# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | ఆదివారం | 16-11-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:290 | పేజీలు: 4 | వెల: రూ.1/-





## మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ

మావోయిస్టు పార్టీకి తెలంగాణలో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీ కీలక నేత, భద్రాద్రి కొత్తగూడెం ఏరియా కమిటీ కార్యదర్శి ఆజాద్ అలియాస్ సాంబయ్య పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఆయనతో పాటు మరికొంతమంది కేడర్ కూడా జనజీవన స్రవంతిలో కలిసినట్లు సమాచారం.

### కార్యకర్తలను కంటికి రెప్పలా
# కాపాడుకుంటాం

- ఫలితాలు వచ్చి 24 గంటలు గడవకముందే కాంగ్రెస్ గూండాయిజం చేస్తోంది: కేటీఆర్
- పార్టీ కార్యకర్తపై దాడి చేశారంటూ కేటీఆర్ ఆగ్రహం
- మేం గతంలో ఎన్నో ఎన్నికల్లో గెలిచినప్పటికీ ఇలా చేయలేదని వ్యాఖ్య
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్,నవంబర్15,(నిజం చెపుతాం)

జూబ్లీహిల్స్ ఫలితాలు వెలువడి 24 గంటలు కూడా గడవకముందే కాంగ్రెస్ గూండాయిజానికి పాల్పడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. తాము కూడా ఎన్నో ఎన్నికల్లో గెలిచినప్పటికీ ఇలాంటి దాడులకు పాల్పడలేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ శ్రేణులు నిన్న రాత్రి విజయగర్వంతో ఊరేగింపు నిర్వహించాయని, ఎలాంటి పరిస్థితుల్లోనైనా కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. తమ కార్యకర్తపై దాడికి పాల్పడినందుకు కాంగ్రెస్ పార్టీ బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. దొంగ ఓట్లు, గూండాగిరి, డబ్బులు పంచి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలిచారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ గూండాయిజం ఇలాగే కొనసాగితే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. నిన్న రాత్రి కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన విజయోత్సవ ఊరేగింపుతోనే ఎవరిది అహంకారమో తేటతెల్లమైందని ఆయన అన్నారు. గతంలో తాము అనేక ఉప ఎన్నికల్లో విజయం సాధించామని, అప్పుడు కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా దక్కలేదని గుర్తు చేశారు. అలాంటి సమయంలో తాము కాంగ్రెస్ పార్టీ గుర్తును గాడిద మీద ఎక్కించి ఊరేగించామా?అని ప్రశ్నించారు. ఒక ఉప ఎన్నిక గెలిచినందుకే ఇంత అహంకారమా అని ఆయన ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పార్టీ గుర్తు కారును క్రేన్‌తో లాక్కెళ్లడం సరికాదని అన్నారు.



### నౌగామ్‌లో పేలుడు
# ఉగ్రకుట్ర కాదు

- శాంపిల్స్ తీస్తుండగా భారీ విస్ఫోటనం
- ఈ దాడి తమ పనేనని ప్రకటించిన జైషేకు చెందిన అనుబంధ సంస్థ
- ఉగ్రవాద సంస్థ ప్రకటనను ఖండించిన డీజీపీ

నవంబర్15,(నిజం చెపుతాం)

జమ్ము కశ్మీర్‌లోని నౌగామ్ పోలీస్ స్టేషన్‌లో సంభవించిన భారీ పేలుడులో 9 మంది మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. ఈ పేలుడు వెనుక ఉగ్రవాద కుట్ర ఉందన్న ప్రచారంపై రాష్ట్ర డీజీపీ నళిన్ ప్రభాత్ స్పందించారు. ఉగ్రవాద కుట్ర ప్రచారాన్ని ఆయన తోసిపుచ్చారు. ఇది ప్రమాదవశాత్తు జరిగిందని ఆయన వెల్లడించారు. హర్యానాలోని ఫరీదాబాద్‌లో ఉగ్ర మాడ్యూల్‌ను ఛేదించిన అధికారులు, అక్కడి నుంచి పెద్ద మొత్తంలో పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. వాటి నుంచి నమూనాలు (శాంపిల్స్) సేకరిస్తుండగా భారీ విస్ఫోటనం జరిగింది. ఇది ప్రమాదవశాత్తు జరిగిందని భావించినప్పటికీ, జైషేకు అనుబంధ సంస్థ అయిన పీపుల్స్ యాంటీ ఫాసిస్ట్ ఫోర్స్ ఈ దాడి తమ పనేనని ప్రకటించింది.




### ఈ నెల 19న పీఎం కిసాన్
# నిధుల విడుదల

- ఈ నెల 19న పీఎం కిసాన్ 21వ విడత నిధులు విడుదల చేస్తామన్న కేంద్ర మంత్రి చౌహాన్
- ప్రధాని నరేంద్ర మోదీ రైతుల ఖాతాల్లోకి డబ్బులు బదిలీ చేయనున్నారని వెల్లడి

న్యూఢిల్లీ,నవంబర్15,(నిజం చెపుతాం)

దేశవ్యాప్తంగా కోట్లాది మంది రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం-కిసాన్) పథకం కింద 21వ విడత నిధులను ఈ నెల 19న విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ప్రధాని నరేంద్ర మోదీ ఈ నిధులను రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా బదిలీ చేస్తారని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఓ ప్రకటనలో తెలిపారు.



### బంగాళాఖాతంలో మరో
# అల్పపీడనం

- ఈ నెల 24 నుంచి 27 వరకు కోస్తా, రాయలసీమలో వర్షాలు
- రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల సంస్థ సూచన
- రాష్ట్రంలో రికార్డు స్థాయికి పడిపోతున్న ఉష్ణోగ్రతలు

అమరావతి,నవంబర్15,(నిజం చెపుతాం)

ఇటీవలి తుఫాను ప్రభావం నుంచి తేరుకుంటున్న ఏపీని మరో అల్పపీడనం భయపెడుతోంది. బంగాళాఖాతంలో ఏర్పడనున్న అల్పపీడనం కారణంగా రాష్ట్రంలో మరోసారి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. దీనికి తోడు రాష్ట్రవ్యాప్తంగా చలి తీవ్రత కూడా గణనీయంగా పెరిగింది.

### తెలంగాణ హైకోర్టు
# వెబ్‌సైట్‌పై హ్యాకర్ల దాడి

- తెలంగాణ హైకోర్టు అధికారిక వెబ్‌సైట్‌పై హ్యాకర్ల దాడి
- సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసిన అధికారులు
- కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు




హైదరాబాద్,నవంబర్15,(నిజం చెపుతాం)

తెలంగాణ హైకోర్టు అధికారిక వెబ్‌సైట్ హ్యాకింగ్‌కు గురవడం తీవ్ర కలకలం రేపింది. కొందరు వినియోగదారులు ఆర్డర్ కాపీలు, కేసుల వివరాల కోసం సైట్‌ను యాక్సెస్ చేయగా, అది అకస్మాత్తుగా ఆగిపోయింది. ఆ వెంటనే హైకోర్టు వెబ్‌సైట్ స్థానంలో ఓ బెట్టింగ్ సైట్ ప్రత్యక్షమవడంతో సిబ్బంది, న్యాయవాదులు షాక్‌కు గురయ్యారు. విషయాన్ని గుర్తించిన వెంటనే హైకోర్టు రిజిస్ట్రార్ సిబ్బంది హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

### ప్రభుత్వ ఉద్యోగాల్లో
# ట్రాన్స్‌జెండర్లకు రిజర్వేషన్లు

- ఆరు నెలల్లోగా విధానం రూపొందించాలన్న హైకోర్టు
- డీఎస్సీ అభ్యర్థి రేఖను పరిగణనలోకి తీసుకోవాలని ఆదేశం
- సుప్రీంకోర్టు తీర్పును ఉల్లంఘించారన్న పిటిషనర్



అమరావతి,నవంబర్15,(నిజం చెపుతాం)

ప్రభుత్వ ఉద్యోగాల్లో ట్రాన్స్‌జెండర్లకు రిజర్వేషన్ల కల్పనపై ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆరు నెలల్లోగా వారికి రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ చారిత్రాత్మక తీర్పు వెలువరించింది. ప్రస్తుత మెగా డీఎస్సీలో స్కూల్ అసిస్టెంట్ పోస్టుకు దరఖాస్తు చేసిన పిటిషనర్‌ను పరిగణనలోకి తీసుకోవాలని స్పష్టం చేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ ఎన్. విజయ్ ఇటీవల తీర్పు ఇచ్చారు. విచారణ సందర్భంగా పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ, ట్రాన్స్‌జెండర్లకు పోస్టులు కేటాయించకపోవడం సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధమని తెలిపారు.



### హెచ్-1బీ వీసాలపై
# ట్రంప్‌కు షాక్

- హెచ్-1బీ వీసాలపై ట్రంప్‌కు వ్యతిరేకంగా రిపబ్లికన్లు
- వీసాలను రద్దు చేయాలని కాంగ్రెస్ సభ్యురాలి బిల్లు ప్రతిపాదన

నవంబర్15,(నిజం చెపుతాం)

అమెరికాలో హెచ్-1బీ వీసా ప్రోగ్రామ్‌పై అధికార రిపబ్లికన్ పార్టీలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వీసాలు దేశానికి అవసరమని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొన్ని రోజుల క్రితం సమర్థించగా, ఇప్పుడు పలువురు కీలక రిపబ్లికన్ నేతలు మాత్రం దీన్ని పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ పరిణామం భారతీయ నిపుణులలో ఆందోళన కలిగిస్తోంది.

### కేంద్రీయ, నవోదయ విద్యాలయాల్లో
# భారీగా నియామకాలు

**ఇప్పటికే ప్రారంభమైన దరఖాస్తులు.. డిసెంబర్ 4 తో ముగియనున్న గడువు**

- టీచింగ్, నాన్ టీచింగ్ విభాగాల్లో ఖాళీలు
- రెండంచెల రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక




న్యూఢిల్లీ,నవంబర్15,(నిజం చెపుతాం)

దేశవ్యాప్తంగా కేంద్రీయ విద్యాలయ సంఘటన్ (కేవీఎస్), నవోదయ విద్యాలయ సమితి(ఎన్వీఎస్)లలో ఖాళీగా ఉన్న దాదాపు 15 వేల పోస్టుల భర్తీకి సీబీఎస్ఈ నోటిఫికేషన్ విడుదల చేసింది. టీచింగ్, నాన్ %-% టీచింగ్ పోస్టుల భర్తీకి ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఈ నెల 14 నుంచే ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునే వీలు కల్పించింది. దరఖాస్తులకు తుది గడువు డిసెంబర్ 4 గా పేర్కొంది. అసిస్టెంట్ కమిషనర్, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్స్ (పీజీటీఎస్), ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్ సహా లైబ్రేరియన్ వంటి నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలిపింది.

### 'ఐబొమ్మ'కు
# పోలీసుల చెక్

**ఐబొమ్మ పైరసీ వెబ్‌సైట్ నిర్వాహకుడు ఇమ్మడి రవి అరెస్ట్**

హైదరాబాద్,నవంబర్15,(నిజం చెపుతాం)




తెలుగు రాష్ట్రాల్లో సినీ ప్రియులకు సుపరిచితమైన పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' కేసులో తెలంగాణ పోలీసులు కీలక పురోగతి సాధించారు. వెబ్‌సైట్ ప్రధాన నిర్వాహకుడిగా భావిస్తున్న ఇమ్మడి రవిని హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో అదుపులోకి తీసుకున్నారు. గతంలో పోలీసులకే సవాల్ విసిరిన ఐబొమ్మ నిర్వాహకుడు ఇప్పుడు అరెస్ట్ కావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే... కరేబియన్ దీవుల నుంచి ఈ వెబ్‌సైట్‌ను నిర్వహిస్తున్న రవి, శుక్రవారం ఫ్రాన్స్ నుంచి హైదరాబాద్ వచ్చినట్లు పోలీసులకు సమాచారం అందింది.

# పాఠశాలల అభివృద్ధి పనులు జిల్లా అధికారులు పర్యవేక్షించాలి

**- .జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**- ప్రతి జిల్లా అధికారికి రెండు ప్రభుత్వ పాఠశాలలు కేటాయింపు**
**- నవంబర్ 22 నాటికి నిరుపయోగంగా ఉన్న బ్యాంకు ఖాతాల వివరాలు అందించాలి**



రామగుండం నవంబర్ 15, (నిజం న్యూస్)జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేసే విధంగా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పాఠశాలల పర్యవేక్షణ, ప్రభుత్వ బ్యాంక్ ఖాతాల నిర్వహణ పై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని వివిధ శాఖలలో వినియోగించని బ్యాంకు ఖాతాలలో జమ చేసి ఉన్న ఆర్.బి.ఐ నుంచి వెనక్కి తీసుకునేందుకు కే.వై.సి వివరాలు, రిక్వెస్ట్ లెటర్ సంబంధిత శాఖలు అందించాలని కలెక్టర్ సూచించారు. నవంబర్ 22 నాటికి పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ శాఖల పరిధిలో ఉపయోగించని బ్యాంకు ఖాతాల నుంచి ఆర్.బి.ఐ ఫ్రీజ్ చెసిన డబ్బులు వెనక్కి తీసుకునేందుకు కార్యచరణ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. డిసెంబర్ చివరి నాటికి పెద్దపెల్లి జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థల్లో అవసరమైన మౌలిక వసతుల పనులు పూర్తి చేసే దిశగా నిధులు మంజూరు చేయడం జరిగిందని,కలెక్టరేట్ నుంచి దాదాపు 30 కోట్ల నిధులు మంజూరు చేసి పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన పనులు చేపట్టామని అన్నారు.ప్రతి జిల్లా అధికారికి రెండు ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసి,అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించాలని, రాబోయే 5 సంవత్సరాలకు సంబంధించి పాఠశాలలో అవసరమైన మేర అభివృద్ధి పనులు జరిగేలా చూడాలని, పాఠశాల అవసరాలకు ఇంకా ఏమైనా పనులు చేపట్టాల్సి ఉంటే ప్రతిపాదనలు అందించాలని అవసరమైన నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో.. జిల్లా అధికారులు అందరూ పాల్గొన్నారు.

## బీసీ ఆక్రోశ సభకు తరలి వెళ్తున్న బీసీ ఎస్సీఎస్టీ నాయకులు



జయశంకర్ భూపాలపల్లి(నిజం చెపుతాం) నవంబర్ 15: 42 శాతం బీసీ రిజర్వేషన్స్ సాధన సమితి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కామారెడ్డిలో జరిగే బీసీ ఆక్రోశ సభకు తరలిన వెళ్తున్న భూపాలపల్లి జిల్లా కేంద్రం నుండి బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ నాయకులు కొత్తూరు రవీందర్, క్యాతం మహేందర్ మాట్లాడుతూ గత 78 సంవత్సరాల స్వతంత్ర భారత ప్రయాణంలో దేశ జనాభాలో మెజారిటీ అయిన బీసీలు ప్రతి రంగంలోనూ అణచివేయబడ్డారు. రాజకీయ, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, వ్యాపార రంగాల్లో ఎక్కడ కూడా వారికి జనాభా నిష్పత్తికి సరిపడా ప్రాతినిధ్యం లేదు. రాజకీయంగా చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు లేవు. అందువల్ల చట్టసభలలో వారి ఉనికి నామ మాత్రమే. ఉద్యోగాలు, విద్యా రంగాల్లో కూడా రిజర్వేషన్లు పూర్తిగా అమలు కావడం లేదు. రాష్ట్రంలో 130 కులాల బీసీ సమూహం రెండు కోట్ల నలభై లక్షల జనాభా ఉండగా, వారు పొందుతున్న రిజర్వేషన్ కేవలం 29 శాతం మాత్రమే, కేంద్రంలో రిజర్వేషన్లు 1993 నుంచి అమలు కాగా, రాష్ట్రంలో 1972 నుంచి అమలు కావడంతో లక్షలాది బీసీ యువత ఉద్యోగాలు, విద్యా అవకాశాలు కోల్పోయారు. ఆర్థికంగా వ్యాపార రంగంలో కూడా బీసీల ఉనికి లేనట్లుగానే ఉంది. ఈ పరిస్థితుల్లో బీసీ సమాజం" మా వాటా మాకు కావాలి - మా అధికారం మాకు కావాలి" అనే నినాదంతో మేల్కొని తమ న్యాయబద్ధమైన హక్కుల కోసం యుద్ధం చేయాల్సిన పరిస్థితులు ఏర్పడినవి. హిస్సా, ఇజ్జత్, హుకుమత్ కొరకు పోరాడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి అన్నారు. 42శాతం రిజర్వేషన్ ను భారత రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలననీ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుతానికి డిమాండ్ చేయడం జరిగింది. ఈ సభకు తరలిన వెళ్తున్న నాయకులు ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు గోల్కొండ సురేష్, పుల్ల అశోక్, శీలపాక నాగరాజు, దొమ్మటి రవీందర్, గుండ్ల ఓంకార్, రంజిత్, ఎర్రం రాజ్కు మార్, మట్టేవాడ కుమార్, ముకిడి అశోక్, వంగపండ్ల రాజయ్య యాదవ్, రేణుకుంట్ల మహేష్ ,శిలపాక హరీష్ , బోయిని ప్రసాద్, పుల్ల ప్రభాకర్ పాల్గొన్నారు.

## ఇల్లు పంచేంతవరకు పోరాటం ఆగదు

**- సిపిఎం జిల్లా నాయకులు బొల్లం అశోక్, ఎం.డి. యాకుబ్**
**- రెండో రోజు రిలే నిరాహార దీక్షలకు సంఘీభావం తెలిపిన న్యూ డెమోక్రసీ డివిజన్ కమిటీ, ఎస్ఎఫ్ఐ మండల కమిటీ లు**



తొర్రూర్ నవంబర్ 15(నిజం చెప్పుతాం)తోరూర్ పట్టణ కేంద్రంలో పూర్తయిన డబుల్ బెడ్రూం ఇండ్లను అర్హులైన పేదలకు పంచేవరకు పోరాటం ఆగదని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బొల్లం అశోక్, ఎం.డి యాకుబ్ లు అన్నారు. శనివారం కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ దగ్గర డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పంచాలని సిపిఎం పార్టీ తోరూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి రెండో రోజు రిలే దీక్షలకు పూలమాలలు వేసి వారు ప్రారంభించారు. అనంతరం సిపిఐ ఎమ్మెల్యే న్యూ డెమోక్రసీ డివిజన్ కమిటీ ,ఎస్ఎఫ్ఐ తొర్రూర్ మండల కమిటీలు సంఘీభావం అనంతరం సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో దీక్షలను ఉద్దేశించి,సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బొల్లం అశోక్ ఎండి యాకూబ్ లు మాట్లాడుతూ, తొర్రూర్ లో గత రెండు సంవత్సరాల క్రితం పూర్తయిన 280 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంచకుండా దున్నపోతు మీద వర్షం కురిసినట్టు ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని ఎద్దేవా చేశారు. గత ఏడు నెలలుగా దశలవారీగా ధర్నాలు, నిరసనలు చేస్తూ, వినతి పత్రాలు ఇస్తున్న అధికారులకు ప్రజాప్రతినిధులకు కనిపించడం లేదా అని విమర్శించారు. మహిళలందరూ కలిసి మహిళా ఎమ్మెల్యే ని గెలిపించుకుంటే మహిళల వద్దకు వచ్చి హామీలు కూడా ఇచ్చిన దాఖలాలు లేవని వారు అన్నారు. ప్రభుత్వం ఎన్ని బూటకపు మాటలు చెప్పి దాటే వేసినా కూడా పేదలు ఊరుకునే పరిస్థితి లేదని, ఇండ్లు పంచెంతవరకు పోరాటం ఆగదని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. రెండవ రోజు నిరాహార దీక్షలకు సంఘీభావంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఉడుగుల లింగన్న, జిల్లా నాయకులు అమీర్ లు మాట్లాడుతూ, సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలకు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని భవిష్యత్తులో ఇల్లు పంచకపోతే నిరుపేదలతో కలిసి పోరాటాలను ఉధృతం చేస్తామని అన్నారు. పేదలందరూ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పంచాలని చేసేటువంటి న్యాయమైన పోరాటానికి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కమిటీ మద్దతు ఎల్లవేళలా ఉంటుందని, ఇంతమంది పేదలు గత ఏడు నెలలుగా రోడ్లెక్కి ఆందోళన చేస్తున్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యేకు చలనం లేకపోవడం చాలా విడ్డూరమని వారు ఈ సందర్భంగా ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంచాలని వారు ఈ సందర్భంగా లేనియెడలో అన్ని పక్షాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం తొర్రూర్ మండల కమిటీ సభ్యులు దోనక దర్గయ్య, జమ్మల శ్రీను, దొమ్మటి సోమయ్య, ఎస్ఎఫ్ఐ నాయకులు మహేష్, పంపాన శోభ, రెడ్డబోయిన అరుణ శ్రీలత, రేణుక, వసంత, హామీల, సమీనా,



గద్దల మంజుల, రాధా, ఎడ్ల ధర్మయ్య, గద్దల సాయిలు, కృష్ణ, నరేష్, శ్రీను, యాకన్న, భరత్, పుష్ప, భాగ్య, మంజుల, లక్ష్మి, శోభ, గౌసియా, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడితో గొర్రెల నష్టం - బాధిత రైతుకి ఆర్థిక అండగా నిలిచిన ఎమ్మెల్యే



జడ్చర్ల నవంబర్ 15, (నిజం చెపుతాం)పెద్దరేవల్లిలో 18 గొర్రెల మృతి%-% రైతు కుటుంబానికి వెంటనే ₹25,000 సహాయం చేసిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిబాలానగర్ మండలంలోని పెద్దరేవల్లి గ్రామానికి చెందిన కురువ శ్రీశైలం 18 గొర్రె పిల్లలు కుక్కల దాడిలో మరణించిన విషయం తెలుసుకున్న శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఆకస్మిక ఘటనతో నష్టపోయిన రైతు కుటుంబానికి ధైర్యం చెబుతూ, తక్షణ ఆర్థిక సహాయంగా ₹25,000/- ను స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా బాధితులకు అందించారు.

# బొగ్గు పెన్షన్ దారులకు సూచన

రామగుండం నవంబర్ 15, (నిజం న్యూస్ ) కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ అధికారులు ప్రతి డివిజన్లో పర్యటిస్తూ పెన్షన్ పొందుటకు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కొంతమంది మోసగాళ్ళు సీఎంపిఎఫ్ అధికారులుగా నటిస్తూ తెలియని వ్యక్తుల నుంచి పెన్షనదారులకు నకిలీ కాల్స్ లేదా సందేశాలు రావచ్చని కావున వాటిని నమ్మరాదని,ఫోన్ కు ఎస్ ఎం ఎస్,వాట్స్ అప్ ద్వారా ఓటిపి,పాస్ వార్డ్,బ్యాంక్ వివరాలు ,వ్యక్తిగత సమాచారం అందించాలని డిమాండ్ చేయవచ్చు.సీఎంపిఎఫ్ అధికారులు వ్యక్తిగతంగా మాత్రమే సంప్రదిస్తారని ఈ విషయం పై సీఎంపిఎఫ్ ధన్ బాద్ అధికారులు ఒక నోటీసు ద్వారా.. బొగ్గు పెన్షన్ దారులకు తెలిపారు..కావున సింగరేణి విశ్రాంత ఉ ద్యోగులు తగు జాగ్రత్తలు పాటిస్తూ, మోసపూరిత కాల్స్, సందేశాలను స్పందించకుండా,మన పెన్షన్ కాపాడుకోవాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ తెలిపారు.




# మహబూబాబాద్ లో జరిగే బస్సు జాత సిపిఐ బహిరంగ సభను జయప్రదం చేయండి

**- కరపత్రాల ఆవిష్కరణలో సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ పిలుపు**



మహబూబాబాద్, నవంబర్, 15,టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల సిపిఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా నవంబర్ 20న మానుకోట జిల్లా కేంద్రానికి వస్తున్న సిపిఐ బస్సు జాత స్వాగతం పలికి అనంతరం జిల్లా కేంద్రంలో సాయంత్రం ఐదు గంటలకు జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ నేడు కరపత్రాల ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ మాట్లాడుతూ డిసెంబర్ 26న 5 లక్షల ప్రజలతో ఖమ్మం లో జరిగే సిపిఐ శతాబ్దిన్ బహిరంగ సభను జయప్రదానికై రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ బస్సు జాతాలు నిర్వహిస్తుందని నవంబర్ 15న జోడేఘాట్ నుండి ప్రారంభమయ్యే బస్సు జాత నవంబర్ 20న మానుకోట జిల్లా కేంద్రానికి చేరుకుంటుందని వారికి ఘన స్వాగతం పలికి సాయంత్రం ఐదు గంటలకు మానుకోట జిల్లా కేంద్రంలో సభ ఏర్పాటు చేయడం జరిగిందిబస్సు జాత నవంబర్ 20న మానుకోట జిల్లా కేంద్రానికి చేరుకుంటుందని వారికి ఘన స్వాగతం పలికి సాయంత్రం ఐదు గంటలకు మానుకోట జిల్లా కేంద్రంలో సభ ఏర్పాటు చేయడం జరిగింది ఈ సభలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు మాజీ ఎమ్మెల్యే చాడా వెంకట్ రెడ్డి సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కలవేని శంకర్ మరియు సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి సభలో పాల్గొని ప్రసంగిస్తారని వందలాదిగా మానుకోట జిల్లా కేంద్రంలో సిపిఐ శ్రేణులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా 24 జిల్లా కేంద్రానికి వచ్చే బస్సు జాత స్థానిక ఏరియా హాస్పిటల్ నుండి ఘన స్వాగతం పలికి సవ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఈ సందర్భంగా 5 లక్షల మందితో ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభ జయప్రదానికై ఈ జాతాలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్య దర్శులు రేషపల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వీరవిల్లి రవి అజ్మీర వేణు, జలగం ప్రవీణ్ నేతలు మందశంకర్ నునావత్ బాలు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు.. విజ్ఞానానికి నిలయాలు

**- పసునూరి రాజేంద్రప్రసాద్, జిల్లా సమాచార, పౌరసంబంధాల శాఖ అధికారి**



మహబూబాబాద్,నవంబర్,15,టౌన్ రిపోర్టర్(నిజం న్యూస్)58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని నేడు మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారి (డిపిఆర్ఓ) పసునూరి రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని, పుస్తక ప్రదర్శనను రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పుస్తకాలు జ్ఞానాన్ని అందిస్తాయని, అటువంటి విజ్ఞానమే ప్రామాణికంగా మానవతా హృదయాన్ని అందించే గ్రంథాలయాలు సమాజానికి గుండెకాయ లాంటివని పేర్కొన్నారు ప్రపంచాన్ని మార్చే శక్తి పుస్తకానికి మాత్రమే ఉందని, మంచి వ్యక్తిత్వం పుస్తకాల ద్వారా మాత్రమే ఏర్పడుతుందని, అందుచేత బాల్యం నుంచే చదువుతో పాటు పుస్తక పఠనం పట్ల పిల్లల్లో ఆసక్తి పెంచితేనే విజ్ఞానవంతమైన సమాజం ఏర్పడుతుందన్నారుగ్రంథాలయాల ద్వారా విద్యార్థులు తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవచ్చని, పోటీ పరీక్షల్లో విజయం సాధించడానికి గ్రంథాలయాలు ఎంతో దోహదపడతాయన్నారు ఈ పుస్తక ప్రదర్శనలో బాల సాహిత్యం, ఆధ్యాత్మిక సాహిత్యం, అభ్యుదయ సాహిత్యం, ప్రగతిశీల సాహిత్యం, రెఫరెన్స్, నవలలు, దేశ నాయకుల చరిత్రలు, నిఘంటువులు, పోటీ పరీక్షలకు సంబంధించిన అకాడమీ పుస్తకాలను ప్రదర్శించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాలకులు జి. విజేందర్, సి హెచ్. రవి, రుద్రారపు వీరేందర్, బొడ్డుపల్లి భూలక్ష్మి, బి. యాదమ్మ, గ్రంథాలయ పాఠకులు ముఖేష్, శ్రీకాంత్ శారద, దేవ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# చెరువులో చేప పిల్లలను వదిలిన ఎమ్మెల్యే



జడ్చర్ల నవంబర్ 15, (నిజం చెపుతాం) గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 50% మాత్రమే చిన్న చేపలు %-% ప్రజా ప్రభుత్వం వచ్చాక 100% నాణ్యమైన చేప పిల్లల పంపిణీమత్స్యకారుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిమత్స్యశాఖ నిధులపై మంత్రి శ్రీహరి సూచనతో వెంటనే స్పందించిన సీఎంమత్స్యరంగ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి భారీగా 123 కోట్లు కేటాయింపుముదిరాజ్ సమాజ అభివృద్ధికి ప్రజా ప్రభుత్వ ప్రత్యేక పట్టుమిడ్జిల్ మండల నల్లచెరువులో చేప పిల్లల విడుదల కార్యక్రమం నిర్వహించిన జనంపల్లి ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డిమిడ్జిల్ మండల కేంద్రంలో ఉన్న నల్లచెరువులో రాష్ట్ర ప్రభుత్వం మత్స్య శాఖ ఆధ్వర్యంలో చేపల సంరక్షణ%-%వృద్ధి కోసం చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని నేడు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని చేప పిల్లలను చెరువులో వదిలి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పలు సంక్షేమ%-%అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా చెరువుల పునరుద్ధరణ, చేపల ఉత్పత్తి పెంపు, మత్స్యకారుల జీవనోపాధి స్థిరీకరణకు చేప పిల్లల పంపిణీ కీలకమని తెలిపారు. నల్లచెరువులో వదిలిన అధిక నాణ్యత గల చేప పిల్లలు వచ్చే నెలల్లోనే మత్స్యోత్పత్తి పెరుగుదలకు దోహదం చేస్తాయని, దీని ద్వారా స్థానిక మత్స్యకార కుటుంబాలకు ఆర్థిక లాభాలు చేకూరతాయని అన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో మత్స్యకారులకు నాణ్యమైన చేప పిల్లలు అందక, 50 శాతం మాత్రమే చిన్న సైజు చేపల పంపిణీ జరిగిందని గుర్తు చేశారు. దీనివల్ల మత్స్యకారులకు పెద్ద ఎత్తున నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు.ప్రభుత్వం చేపల పెంపకానికి అవసరమైన అన్ని సౌకర్యాలు, సాంకేతిక సహకారం, శిక్షణను కూడా అందిస్తోందని వెల్లడించిన ఎమ్మెల్యే గారు, ప్రతి గ్రామంలో చెరువులను అభివృద్ధి చేసి వాటిని రైతులు, మత్స్యకారులకు ఉపయుక్తంగా మార్చేందుకు కృతనిశ్చయంతో పనిచేస్తున్నామని స్పష్టం చేశారు.కార్యక్రమంలో మత్సశాఖ జిల్లా అధ్యక్షులు గోనెల శ్రీనివాసులు , ఏఎంసి మార్కెట్ చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి ,మత్స్య శాఖ అధికారులు, మండల ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, స్థానిక మత్స్యకార సంఘ సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉక్కు మనిషికి ఘన నివాళి








రామగుండం నవంబర్ 15,( నిజం న్యూస్) కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ కు చెందిన మై భారత్ పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో.. గవర్నమెంట్ ఐటిఐ కాలేజ్ లో యూనిటీ మార్చ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ చిన్నమాయిల్ అంజి రెడ్డి విచ్చేశారు. సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, మహనీయుల జీవిత చరిత్ర ప్రతి ఒక్కరూ తెలుసుకొని స్ఫూర్తి పొందాలని పిలుపునిచ్చారు. సర్దార్ పటేల్ సాహసం స్ఫూర్తితోనే కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు భారతదేశాన్నీ ఐక్యం చేసిందని తెలిపారు, ప్రధానమంత్రి మోడీ పిలుపుమేరకు ప్రతి జిల్లాలోని పాదయాత్రలు చేపడుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన అతిధులు మరియు విద్యార్థిని విద్యార్థులు ఐక్యత ప్రతిజ్ఞ చేయడం జరిగింది. కార్యక్రమంలో.. భాగంగా..గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ చిన్నమయిల్ అంజి రెడ్డి ఐటిఐ గవర్నమెంట్ కాలేజ్ నుండి పాదయాత్రను ప్రారంభించారు. ఈ పాదయాత్ర ఒగ్గుడోలు కళాకారులతో పాటు, ప్రారంభమై గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ పెద్దపల్లి వరకు పాదయాత్ర నిర్వహించడం జరిగింది. పాదయాత్రలో విద్యార్థులందరూ దేశ భక్తి నినాదాలను చేస్తూ, ప్లే కార్డ్స్ ప్రదర్శిస్తూ పాదయాత్రలో.. పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు మాట్లాడుతూ...సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలు గూర్చి పటేల్ యొక్క విశిష్టత గూర్చి వివరించడం జరిగింది. మై భారత్ పెద్దపల్లి జిల్లా పాదయాత్ర ప్రోగ్రాం కన్వీనర్ బి.శ్రీనివాస్,మేరా యువ భారత్ పెద్దపల్లి జిల్లా డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ ఎం. వెంకట రాంబాబు గారు,మై భారత్ ప్రోగ్రాం అధికారి బి. రవీందర్,ఎన్ఎస్ఎస్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ మనోహర్ శాతవాహన యూనివర్సిటీ, గవర్నమెంట్ ఐటిఐ పెద్దపల్లి వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్,పెద్దపల్లి డివైఎస్ఓ ఏ సురేష్ మరియు వివిధ కళాశాలల అధ్యాపకులు, అధికారులు,ఎన్సీసీ విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు,భారత్ స్కౌట్ సైడ్ గైడ్స్ విద్యార్థులు యువజన సంఘాల ప్రతినిధులు, దాదాపు 750 మంది పాదయాత్రలో పాల్గొనడం జరిగింది.

# మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత



తుర్కపల్లి, నవంబర్ 15(నిజం చెపుతాం) :మండల లోని ఇంద్రనగర్ గ్రామానికి చెందిన డాకు సుశీల కొంత కాలం నుండి అనారోగ్యం తో బాధపడుతూ ఇటీవల మరణించడంతో అయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి రాగుల రామచంద్రయ్య వారికి కుటుంబానికి 50 కేజీల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# రవీంద్ర భారతి వేదికపై మెరిసిన జెడ్పిహెచ్ఎస్ దత్తాయపల్లి విద్యార్థులు.



తుర్కపల్లి, నవంబర్ 15(నిజం చెపుతాం) : తెలుగు సాహిత్య కళా పీఠం హైదరాబాద్ వారి 15వ వార్షికోత్సవం సందర్భంగా, రవీంద్ర భారతి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తుర్కపల్లి మండలం జెడ్పిహెచ్ఎస్ దత్తాయ పల్లి విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. 9వ తరగతి చదువుతున్న ఎరుకల అజయ్ కుమార్,మధుమిత, కృపాసన్ ,శ్రీవల్లి,రిషిత,, 8వ తరగతి చదువుతున్న భరత్, మణిచరణ్,రాజేష్ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని అందరినీ అలరించడమే కాకుండా, బాలకవులుగా పండితులు, మేధావులతో వేదికపై కూర్చుని కవిత గానం చేశారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు ఏనుగు నర్సింహారెడ్డి, అంతర్జాతీయ పాత్రికేయులు ఎస్. వెంకట్ నారాయణ, తెలుగు సాహిత్య కళా పీఠం అధ్యక్ష, కార్యదర్శులు ఈటల సమ్మన్న, పట్టాల అశోక్,విద్యార్థులను అభినందించి శాలువా మెమెంటోతో సత్కరించారు. ప్రముఖ బిల్డర్ కూరుమిళ్ళ నరసింహ గౌడ్ విద్యార్థులకు నగదు పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ స్వరూప రాణి ఏపీసీ చైర్మన్ సంధ్య గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు.

# డ్రగ్స్ నష్టాల పై విస్తృత ప్రచారం కల్పించాలి





**- అదనపు కలెక్టర్ డి.వేణు**

**- మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు**

**- మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించిన అదనపు కలెక్టర్**

రామగుండం నవంబర్ 15,( నిజం న్యూస్)డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలు నష్టాల పట్ల జిల్లాల విస్తృతంగా ప్రచారం కల్పించాలని అదనపు కలెక్టర్ డి. వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అదనపు కలెక్టర్ డి. వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మాదక ద్రవ్యాల,డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్. డి. పి. ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు,మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు,మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు,డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. అదనపు కలెక్టర్ డి. వేణు మాట్లాడుతూ,జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో 8 నుంచి 10వ తరగతి చదివే పిల్లలకు,ఇంటర్ పిల్లలకు డ్రగ్స్ వాడకం వల్ల కలిగే నష్టాల పై అవగాహన కల్పించాలని అన్నారు. టీనేజ్ పిల్లల వ్యవహార శైలి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిరంతర పరిశీలిస్తూ ఉండాలని అదనపు కలెక్టర్ తెలిపారు. చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని,ఆలోచనా విధానం,ఆలోచనా శక్తి నశిస్తాయని అన్నారు. భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి,చెడు తెలియ జేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతి గృహాలు,గురుకుల పాఠశాలల్లో డ్రగ్స్,మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై వైద్య అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన వివరిస్తూనే సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని,మాదక ద్రవ్యాల రవాణా,సాగు,వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స,కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. గోదావరిఖని ఆసుపత్రిలో 10 పడకల డీ అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, అవసరమైన వారికి ఇక్కడ చికిత్స అందించాలని అదనపు కలెక్టర్ సూచించారుఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన,కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాష్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి**



సంస్థాన్ నారాయణపురం,నవంబర్15,(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పరిధి లోని సర్వేల్ గ్రామంలో శ్రీ రామోజు ప్రభాకర్ చారి దూరదర్శత్తు మరణించారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణా రెడ్డి,కి కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలియజేశారు. ఈ నేపథ్యం లో చలమల్ల కృష్ణా రెడ్డి స్పందించి ఆ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ తక్షణ సహాయం కింద 10,000 పదివేల రూపాయలు బాధిత కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో చలమల్ల యువసేన అధ్యక్షులు శ్రీరామోజు హరికుమార్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోయ నరసింహ,పగిళ్ల శ్రీను,పగిళ్ల కృష్ణ, చిలువెరు బిక్షపతి,నలపరాజు ప్రవీణ్, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు,తదితరులు,పాల్గొన్నారు.

# మృతని కుటుంబానికి 18 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేత

**- దాతృత్వం చాటుకున్న ధర్మోజి గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు**



చౌటుప్పల్,నవంబర్15(నిజం చెపుతాం):చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,గ్రామ శాఖ కోశాధికారి బద్రి పోచయ్య గురువారం రాత్రి అకాల మరణం చెందారు. గ్రామ కాంగ్రెస్ నాయకులు వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం గ్రామ కాంగ్రెస్ నాయకుల సహకారంతో 13 వేల రూపాయలు మరియు కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి ఏనుగు రవీందర్ రెడ్డి 5 వేల రూపాయల సహాయం అందించగా,మొత్తం కలిపి 18వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాచకొండ భార్గవ్ చేతుల మీదుగా మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి,మండల కోశాధికారి ఏనుగు రవీందర్ రెడ్డి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాచకొండ భార్గవ్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్,యువజన కాంగ్రెస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు జువ్వి నరసింహ,బ్లాక్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు ఊదరి శంకర్,యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఊదరి నరసింహ,గ్రామ శాఖ ఉపాధ్యక్షులు దాసరి గణేష్, మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప మాలదారులకు నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం





చౌటుప్పల్,నవంబర్15 (నిజం చెపుతాం): చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వలిగొండ రోడ్డులో గల శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప స్వామి నిత్య అన్నప్రసాద కార్యక్రమములో బాగంగా అయ్యప్ప స్వామి మలాదరులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమము నిర్వహించడం జరుగుతుంది. శనివారం 6వ రోజు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని బైరెడ్డి పద్మావతి వారి కుమారుడు బైరెడ్డి రాజేంద్ర ప్రసాద్ రెడ్డి అన్నప్రసాద వితరణ కార్యక్రమము నిర్వహించారు. అయ్యప్ప మాలదారులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం వారి పూర్వ జన్మ సుప్రూతం అని,వారి అదృష్టంగా భావించారు. వారి కుటుంబానికి అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఏళ్ల వేళల ఉండాలని,అయురా ఆరోగ్యాలు,అష్ట ఐశ్వర్యాలు అయ్యప్ప స్వామి ప్రసాదించాలని మనసారా అయ్యప్ప స్వామి మాలదారులు మరియు శివదీక్ష మాలదారులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్న సంతర్పణ నిర్వాహకులు తోర్పునూరి నర్సింహ గౌడ్, సన్నిధానం గురుస్వామి చెరుకు అశోక్ గౌడ్,కళ్ళెం నాగరాజు గౌడ్,చెవగొని మహేష్ గౌడ్,వరగంటి వెంకటేష్ గౌడ్,స్వాములు మార్గం శేఖర్ యాదవ్, అందొజు సన్నిధ్ చారి, పోల్డాస్ రాజు,చెరుకు రాము గౌడ్,దాసరి మురళి స్వామి, చెవగొని గణేష్ గౌడ్, బందరపు శివ గౌడ్,చెరుకు చైతన్య,తోర్పునూరి సాయి, సాయిలు గౌడ్ మరియు ఆలయం ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ పగిడోజు సంతోష్ కుమార్ శాస్త్రి,ఆలయం కమిటి సభ్యులు, చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిసర రాజకీయ నాయకులు,పారిశ్రామిక వేత్తలు,తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ కోర్టులో ముగిసిన మెగా లోక్అదాలత్





**- భారీ ఎత్తున హాజరైన కక్షిదారులు**

**- వివిద రాజీ కేసుల పరిష్కారం**

**- బార్ అసోసియేషన్ అధ్యక్షులు**

**- బాల్యం వెంకటాచలం**

చౌటుప్పల్,నవంబర్15(నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో నవంబర్ 15 స్పెషల్ మెగా లోకాదాలత్ లో భాగంగా శనివారం జూనియర్ సివిల్ జడ్జి చౌటుప్పల్ మహతి వైష్ణవి ఆధ్వర్యంలో లోక్అదాలత్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ లోకదాలత్ కార్యక్రమంలో పెద్దఎత్తున కక్షి దారులు పాల్గొని వివిధ రకాల కేసు లను పారష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భార్ అసోసియేషన్ అధ్యక్షులు బాల్యం వెంకట చలం,జనరల్ సెక్రటరీ పడమటి మహిపాల్ రెడ్డి,పి.పి కాజా మోహినుదిన్,జీపీ మక్తాల నర్సింహా గౌడ్,న్యాయవాదులు తాడూరి పరమేష్,జక్కార్తి శేఖర్,డి. శ్రీశైలం,జి. రవీందర్, రాఘవేంద్ర,జంగయ్య,బడుగు శ్రీకాంత్,పి. పరమేష్, సత్యనారాయణ,పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కొండారెడ్డిపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో

**యువనాయకుడు ప్రేమ్ కుమార్ గౌడ్ విద్యార్థులకు ప్రోత్సాహం**




కేశంపేట నవంబర్ 15 (నిజం చెపుతాం)కేశంపేట మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ యువ నాయకులు ప్రేమ్ కుమార్ గౌడ్ కొండారెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలోపదవ తరగతి చదువుతున్న16 మంది విద్యార్థులకు పరీక్ష ఫీజు ఎగ్జామ్ పాడ్స్, పెన్నులు, బహుకరించారు, రాబోయే పదవ తరగతి పరీక్షల్లో బాగా చదువుకొని పరీక్షలు వ్రాసి కొండారెడ్డిపల్లి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు,బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగి మీ యొక్క కుటుంబ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని విద్యపై శ్రద్ధ ఉంచి బాగా చదువుకొని భవిష్యత్తులో తల్లిదండ్రులకు అన్ని విధాలుగా అండగా విద్యార్థులకు సూచన ఇచ్చారు, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చక్రధర్, ఉపాధ్యాయ బృందం ,పసులాది జగన్మోహన్ రెడ్డి , పల్లె అశోక్,ఏర్పుల నర్సింహా ,దశరత్,సత్యం గౌడ్ , ఉదయ్ గౌడ్ ,శ్రీశైలం ,అసిఫ్,మాధవ్,సురేష్ ,వంశీ ,రఘు, తదితరులు ఉన్నారు.

## పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ శంకుస్థాపన




అంబర్పేట్: నవంబర్15( నిజం చెపుతాం అంబర్‌పేట్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ కాలేరు వెంకటేష్ , అంబర్‌పేట్ కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్ తో కలిసి కుమ్మరవాడ బస్తీలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా 7.5 లక్షల రూపాయల వ్యయంతో నూతన సీసీ రోడ్డు పనులు, 5 లక్షల రూపాయలతో డ్రైనేజ్ పైప్‌లైన్ పనులు ప్రారంభించారు. తరువాత ఎమ్మెల్యే కుమ్మరవాడి గల్లీలో పర్యటించి ప్రాంత పరిశుభ్రతపై అధికారులకు సూచనలు ఇచ్చారు. ఎంసిహెచ్ గ్రౌండ్ చుట్టుపక్కల రాత్రిపూట పోలీస్ పెట్రోలింగ్‌ను పెంచాలని పోలీస్ శాఖ అధికారులకు సూచించారు. ఎంసిహెచ్ గ్రౌండ్‌లో సిబ్బంది కొరత ఉన్నదని స్థానికులు తెలియజేయగా, త్వరలోనే జిహెచ్ఎంసి కమిషనర్‌తో మాట్లాడి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే వెంకటేష్ నాయకత్వంలో అంబర్‌పేట్ డివిజన్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామని, ఇప్పటికే అనేక కాలనీల్లో అభివృద్ధి కార్యక్రమాలు పూర్తయ్యాయని, అవసరమైన ప్రాంతాల్లో మరిన్ని పనులు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి జిఎం శ్రీధర్ రెడ్డి, ఎస్సై సురేష్, ఏఈలు ప్రదీప్ కుమార్, శ్రీగంద్, వర్క్ ఇన్‌స్పెక్టర్లు దుర్గ, రమేష్, స్థానిక బస్తి ప్రజలు, బీఆర్ఎస్ పార్టీ అంబర్‌పేట్ డివిజన్ ప్రధాన కార్యదర్శి జాఫర్, పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

మాడ్గుల నవంబర్ 15(నిజం చెపుతాం): మండల పరిధిలోని అర్కపల్లి గ్రామంలో శనివారం గ్యార రాములు తండ్రి ఉచ్చలయ్య మృతి చెందాడు. విషయం బిఆర్ఎస్ గ్రామ నాయకుల ద్వారా తెలుసుకున్న రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి తాజా మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మృతుని కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ఆయన ట్రస్టు ద్వారా 3 వేల రూపాయలను ఆ గ్రామ తాజా మాజీ ఎంపీటీసీ గ్యార వెంకటయ్య (చంటి బాబు), మాజీ వైస్ ఎంపీపీ రామస్వామి తో మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ యువ నాయకుడు గ్రామ శాఖ అధ్యక్షుడు పందుల శ్రీకాంత్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ కొప్పుల శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ ఖోఖో జోన్, అథ్లెట్స్ స్టేట్ మీట్ కు ఎంపికైన షాద్ నగర్ క్రీడాకారులు..

### - ఇంటర్ జోనల్ ఖో ఖో పోటీలకు ఎన్నికైన విద్యార్థులకు రూ. 10000 చొప్పున నగదు బహుమతి



షాద్ నగర్ నవంబర్ 15( నిజం చెపుతాం )బీక్రీడల్లో సత్తా చాటి జాతీయ,రాష్ట్ర స్థాయికి ఎదిగిన విద్యార్థులు ఇదే ఉత్సాహంతో ముందుకు సాగి భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపును సాధించాలని.. అద్భుతాలు సృష్టించి దేశానికి, షాద్ నగర్ నియోజకవర్గానికి గొప్ప పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆకాంక్షించారు. షాద్ నగర్ జోన్ కు చెందిన క్రీడాకారులు ఇంటర్నేషనల్ ఖోఖో జోన్, అథ్లెట్ స్టేట్ మీట్ కు ఎంపికైన నేపథ్యంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో పాటు పలువురు వారికి భారీ నజరాణాలు ప్రకటించారు. 69వ ఎస్ జి ఎఫ్ ఐ షాద్ నగర్ జోన్ నుంచి అద్భుతమైన ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు రంగారెడ్డి జిల్లా నుంచి 80 మంది క్రీడాకారులు ఎంపికయ్యారు. వీరికి టీ షర్టులతో పాటు, రూ. 5000 పారితోషికంగా అందజేశారు. అదేవిధంగా ఇంటర్ జోనల్ ఖో ఖో పోటీలకు ఎన్నికైన విద్యార్థులకు రూ. 10000 చొప్పున నగదు బహుమతి అందించారు. విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అద్భుతమైన ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని ఆయన క్రీడాకారులను ఆశీర్వదించారు. అదేవిధంగా షాద్ నగర్ జోన్ నుంచి ఈ పోటీలకు ఎంపికైన విద్యార్థులందరికీ తెలంగాణ ఉద్యమకారుల వెల్ఫేర్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి. వెంకటరామిరెడ్డి టీ షర్టులను అందించారు. ఫరూక్ నగర్ మండల ఎంఈఓ మనోహర్, జోనల్ సెక్రెటరీ బాలయ్య, మాజీ జోనల్ సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి, పీడీలు రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు. క్రీడలు చక్కని ఆరోగ్యంతో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విద్యార్థులకు గుర్తింపుని తెస్తాయని, వారి భవిష్యత్తును తీర్చిదిద్దుతాయని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ ఉద్యమకారుల తెలంగాణలో క్రీడాకారుల సత్తా ఏమిటో, వారి పోరాట పటిమ ఎలా ఉంటుందో నిరూపించాల్సిన అవసరం ఉందని అన్నారు. మండల విద్యాధికారి మనోహర్ మాట్లాడుతూ పాఠ శాల స్థాయి నుంచి క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఉపాధ్యాయులు కూడా విద్యార్థులను ఈ దిశగా ప్రోత్సహించాలని సూచించారు. పూర్తిస్థాయి పండుగ వాతావరణం లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మాజీ జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి, చెంది తిరుపతిరెడ్డి, జనిగ జగన్, ముబారక్ అలీ ఖాన్, సీతారాం, గోదా మాధవులు, వీర్లపల్లి అన్వర్, మహబూబ్, గంగమోని సత్తయ్య తదితరులు పాల్గొన్నారు..

## ఇనార్బిట్ మాల్ లో హ్యారీ పోర్టర్ - మినిసో పాప్-అప్ స్టోర్ ఆవిష్కరణ



### -నెల రోజుల పాటు అందుబాటులో..




సోమాజిగూడ, నవంబర్15(నిజం చెప్తాం): ఇనార్బిట్ మాల్ లో, మినిసోతో కలిసి నగరానికి మంత్రాల మైమరపుని అందిస్తూ హ్యారీ పోర్టల్ ఎక్స్ మినిసో పాప్%-%అప్ స్టోర్ ను ఆవిష్కరించింది. అక్టోబర్ 31 నుంచి నవంబర్ 30 వరకు కొనసాగుతున్న ఈ ప్రత్యేక పాప్-అప్ స్టోర్ ప్రస్తుతం హ్యారీ పోటర్ అభిమానులు, కుటుంబ సభ్యులకు ఆకర్షణీయ స్థలంగా మారింది. ప్రముఖ అంతర్జాతీయ బ్రాండ్ మినిసో ఇండియా ....హ్యారీ పోర్టర్ చిత్రాల ఆధారంగా స్కిన్ కేర్ ,కాస్మెటిక్స్, హెూం ఫర్నిషింగ్ ,డిజిటల్ యాక్సరీస్ , స్టేషనరీ,బ్యాగులు అందించేందుకు ముందుకు వచ్చింది. హైదరాబాద్ ఇనార్బిట్ మాల్ పాప్ అప్ స్పేస్ లో ఏర్పాటు చేసిన హ్యారీపోర్టర్ మినిసో ప్రత్యేక ఆకర్షణ గా నిలిచింది. మాయా ప్రపంచానికి సంబంధించిన వివిధ రకాల వస్తువులను ఇక్కడ అందుబాటులో ఉంచారు . దేశంలో మొదటి సారిగా ఇలాంటి తరహా పాప్ అప్ స్టోర్ ను ఏర్పాటు చేశామని నిర్వహకులు తెలిపారు . ఈ ఎగ్జిబిషన్ నెల రోజుల పాటు కొనసాగుంతుందన్నారు . హ్యారీపోర్టర్ ఉత్పత్తులను కొనుగోలు చేసేందుకు యువత , చిన్నారులు ఆసక్తి కనబరుస్తున్నారని తెలిపారు . మినిసో, ప్రపంచవ్యాప్తంగా అభిమానులను కలిగిన హ్యారీపోర్టర్ సిరీస్‌కు అంకితంగా ప్రత్యేక థీమ్‌తో రూపొందించిన ఈ కాన్సెప్ట్ స్టోర్‌ను తెచ్చింది. మాంత్రిక వాతావరణాన్ని ప్రతిబింబించే డెకార్‌తో పాటు విభిన్న ఉత్పత్తుల శ్రేణి సందర్శకులను ఆకట్టుకుంటుంది. స్టోర్‌లో అధికారికంగా లైసెన్స్ పొందిన హ్యారీ పోటర్ మెర్చండైజ్ విస్తృతంగా అందుబాటులో ఉంది. గ్రిఫిండార్ స్కార్ఫ్‌లు, స్లైథరిన్ మగ్‌లు, ప్లష్ టాయ్స్, స్టేషనరీ, లైఫ్‌స్టైల్ యాక్సెసరీస్, కలెక్టిబుల్స్ వంటి పలు ఉత్పత్తులు మాంత్రిక ప్రపంచ సారాన్ని ప్రతిబింబించేలా ప్రత్యేకంగా రూపొందించబడ్డాయి. ఇది సందర్శకులకు తమ ఇష్టమైన హ్యారీపోర్టర్ మెర్చండైజ్‌ను ఎంపిక చేసుకునే అద్భుత అవకాశాన్ని అందిస్తుంది. ఒక్క నెలపాటు హైదరాబాద్ మొత్తం హోగ్వర్ట్స్‌లా మారి, మాయాజాలం, స్నేహం, సాహసాల ఆత్మను ఒకేచోట ఆస్వాదించే అనుభూతిని ఇనార్బిట్ మాల్ అందిస్తోంది.

# ఘనంగా గీతాంజలి హైస్కూల్ లో స్వయం పరిపాలన దినోత్సవం





మహబూబాబాద్,నవంబర్,15,టౌన్ రిపోర్టర్(నిజం న్యూస్) శనివారం గీతాంజలి హైస్కూల్ మరియు గీతాంజలి ప్రైమ్ స్కూల్‌లో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు విద్యార్థులు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, వైస్-ప్రిన్సిపల్ మరియు సబ్జెక్ట్ ఉపాధ్యాయులుగా ఈ రోజు పాత్రలను పోషించారు, ఈ స్థానాలకు అవసరమైన ప్రయత్నాలు మరియు అంకితభావంపై అంతర్దృష్టిని పొందారు కార్యక్రమంలో ఆటలు, నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు పలు కార్యక్రమాలు నిర్వహించారు ముఖ్య అతిథిలు గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు టౌన్ సీఐ మహేందర్‌రెడ్డి హాజరైనారు ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ నైతిక విలువలు కేవలం మంచి, చెడు మధ్య తేడాను గుర్తించడం మాత్రమే కాదు, అది వ్యక్తిగత నాయకత్వం, బాధ్యత, పరస్పర గౌరవాన్ని సృష్టించేందుకు కూడా ఉపకరిస్తుంది ఇవి మన సేవా మనోభావానికి, నమ్మకానికి, సమాజంలో నిబద్ధతకు మరియు భవిష్యత్‌లో సమ్మేళనానికి బలం చేకూర్చుతాయి పిల్లలే దేశ భవిష్యత్తు వారి ఆలోచనలు, సృజనాత్మకతే సమాజానికి మార్గదర్శకం ఈరోజు పిల్లల్లో కనిపించే నాయకత్వ లక్షణాలు భవిష్యత్తు భారతానికి బలమైన పునాదులు అవుతాయి గురువులే ఈ పునాదులు వేస్తారని ఎప్పుడూ నమ్ముతాను" అని తెలిపారు తన పాఠశాల రోజుల జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ, "నన్ను నమ్మి ప్రోత్సహించిన నా గురువులే నన్ను ఈ స్థాయికి నడిపించారు అని చెప్పారు పాఠశాల డైరెక్టర్ శ్రీ కోనకంచి రామకృష్ణ మాట్లాడుతూ "గురువుల పాత్ర అనేది పుస్తకాలు నేర్పడంలో మాత్రమే కాదు, నేర్పడంలో ఉంది ఒక మంచి ఉపాధ్యాయుడు ఒక బిడ్డ భవిష్యత్తును మార్చగలరు పిల్లలు సద్వినియోగం చేసుకునే విధంగా అవకాశాలు ఇవ్వాలి" అని అన్నారు కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ ప్రియాంక సర్కార్ మరియు మాయ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## బయ్యారంలో ఘనంగా బిర్సా ముండా జయంతి వేడుకలు

బయ్యారం:నవంబర్.15. (నిజం చెపుతాం)మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో ఆదివాసి సంఘాల రాష్ట్ర ఐక్య కార్యాచరణ కమిటీ తెలంగాణ ఆధ్వర్యంలో భగవాన్ బిర్సా ముండా జయంతి ఘనంగా నిర్వహించారు...ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆదివాసి సంఘాల రాష్ట్ర ఐక్య కార్యాచరణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పూనెం శ్రీనివాస్ చైర్మన్ పాల్గొని బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి మాట్లాడుతూ....18వ శతాబ్దంలోనే క్రైస్తవ మిషనరీల పై విరుచుకుపడిన గిరిజన విప్లవ శంఖం!రౌద్ర రూపమెత్తిన కొదమ సింహం ఎరుపెక్కిన అరణ్య నేత్రం మత మార్పిడి గ్యాంగుల కు వెన్నులో వణుకు పుట్టించిన ఆదివాసి సింహం! రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు సింహస్వప్నం బిర్సా ముండా రాజ్యాన్ని ఏర్పాటుకు ఉద్యమించిన మహానేత చిత్రపటానికి పార్లమెంట్ సెంట్రల్ హాల్లో చిత్ర పటానికి స్థానం సంపాదించుకున్న జార ఒడ్ విప్లవ కెరటం ముండా ఆదివాసీల ఆరాధ్య దైవం వారి ఉద్యమాలే భారత దేశానికి స్ఫూర్తి అక్రమ మతమార్పిడుల పై పోరాడ కారాగారంలో 21సంవత్సరంలోనే అసువులు బాసిన ఆదివాసి విప్లవ వీరుడికి ఘన నివాళులు అర్పించారు.నాన్ ట్రైబల్ మతాలు వద్దు, ఆదివాసిలు పూజించేటటువంటి ప్రకృతి పంచభూతాలు ముద్దు అని, అమాయక ఆదివాసీలను మతాల పేరుతోటి గ్రామాల్లోకి చొరబడి,మార్చి,శాంతియుతంగా ఒకే తాటి,మాట మీద సంస్కృతి సాంప్రదాయాలు ఆచరిస్తూ జీవిస్తున్న ఆదివాసీలను విభజించి పాలించి వేరుచేస్తున్నారని, భూములు,నీరు, అడవిని ప్రకృతి సంపదను దోచుకు వెళ్తున్నారని మన సత్య, ధర్మబద్ధమైన జీవన విధానమే ముద్దు అని వీరోచిత పోరాటం చేసి వీరమరణం పొందిన భగవాన్ బిర్సా ముండా వీరునికి విప్లవ జోహార్లఅప్పటి బ్రిటిష్ ప్రభుత్వం వీరోచిత పోరాటాలకు భయపడి భయంతో చట్టాలు చేసింది,నేడు మనం అనుభవిస్తున్న చట్టాలు వారి యొక్క పోరాట ఫలితమే వారి యొక్క నెత్తుటి మరకలే నేడు అనుభవిస్తున్న ఫలాలు హక్కులు, ఇది చరిత్ర చెబుతున్న సత్యం , మన ఆదివాసి ఆచార్య వ్యవహారాలు,సంస్కృతి సాంప్రదాయాలు పాటించకుంటే నేడు చట్టాలు వచ్చేవి కావు,హక్కులు దక్కేవి కావు,మనం మన సంస్కృతి సాంప్రదాయాలు పాటించకపోవడం అంటే వీరుల పోరాటాన్ని విస్మరించడమే,వారి ఆత్మలు గోసిస్తాయి, అదే స్ఫూర్తిగా తెలంగాణ రాష్ట్రంలోని లంబాడి/బంజారాలకు ఎస్టీ రిజర్వేషన్ రాష్ట్ర ప్రభుత్వం నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న ఉద్యమంలో ఆదివాసి సమాజం ముందుకు సాగి మన రిజర్వేషన్ కాపాడుకోవాల్సిన బాధ్యత ఆదివాసికర్షకులు,కార్మికులు, ఉద్యోగులు,నిరుద్యోగులు యువత పైన ఉన్నదని వారన్నారు. ఈ కార్యక్రమంలో వర్స ప్రకాష్ బయ్యారం మండల జేఏసీ చైర్మన్, అలెం కృష్ణ,జేఏసీ వైస్ చైర్మన్,ఈసం వెంకన్న జేఏసీ నాయకులు, మంకిడి సురేష్, మెస్సు రాజశేఖర్,ఇర్ప రాజేష్, అలెం,హరీష్, చాట్ల సంపత్, కోర్స నరేష్, వట్టం శ్రీను, అలెం బిక్షం, చీమల కృష్ణ ,చీమల సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# ఉమిద్ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ కై డబ్బులు వసూలు చేస్తున్న వక్ఫ్ ఉద్యోగి

### -జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు.



మహబూబాబాద్,నవంబర్,15,టౌన్ రిపోర్టర్(నిజం న్యూస్)ఒక వైపు దేశవ్యాప్తంగా వక్ఫ్ఆస్తుల పరిరక్షణ"కై ముస్లింలంతా పోరాటం చేస్తూ ఉంటే, మరోవైపు తెలంగాణ పల్లెలోని చిన్నచిన్న ఖబరస్థాన్, మసీదుల ఉమిద్ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ కొరకు ఇమామ్,మౌజన్ల ను వేధిస్తూ డబ్బులు వసూలు చేస్తున్న మహబూబాబాద్ లోని "వక్ఫ ఉద్యోగి" పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన తెలంగాణ ముస్లిం సంఘాల జేఏసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ అహ్మద్ ఖాన్ తెలంగాణలో వక్ఫ ఆస్తుల రిజిస్ట్రేషన్ కోసం వక్ఫ బోర్డు ఉద్యోగులు ఎవరైనాడబ్బులు అడిగినా, తక్షణమే అక్కడి కలెక్టర్ కు ,పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరుతున్నాను మహబూబాబాద్ లో ఒక ఉద్యోగి ఒక మసీదుకు 1500, ఖబరస్థాన్ కు 1500 రూపాయల చొప్పున వసూలు చేయడం వల్ల డబ్బులు కట్టలేక పల్లెటూర్లోని చిన్న మసీదుల ఇమామ్ లు కొందరు ఆ మసీదులను రిజిస్ట్రేషన్ చేయడానికి వెనుకడుగు వేస్తున్నారు ఇది రాబోయే ముస్లిం సమాజానికి మంచిది కాదుఉమీద్ పోర్టల్ లో వక్ఫ ఆస్తుల రిజిస్ట్రేషన్ కై లక్షలాదిమంది ముస్లింలు, స్వచ్ఛంద సంస్థలు తమ సొంత డబ్బులతో తమ అమూల్యమైన సమయాన్ని వెచ్చించి, జనాన్ని జాగృతం చేస్తుంటే, వక్ఫ్ బోర్డు లోని కొందరు ఉద్యోగులు మాత్రం ఇలా లంచాలకు పనిచేయడం క్షమించరాని నేరం డబ్బులు కట్టలేక కొందరు ఆస్తులను రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి వెనుకడుగు వేస్తున్నారు దీనివల్ల భవిష్యత్తులో ముస్లింలు తమ ఆస్తులను కోల్పోవాల్సి వస్తుంది దయచేసి ఉద్యోగులు ఈ రిజిస్ట్రేషన్ లను తమ కర్తవ్యం గా భావించి త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నాను.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



జడ్చర్ల నవంబర్ 15, (నిజం చెపుతాం) సొంతిల్లు ఓ భరోసా మనకంటూ ఓగూడు ఉంటే ఆ నీడన కారం, రొట్టె తిన్నా కూడా తృప్తిగా ఉంటుందని.. అసంతృప్తి అనేదే ఉండదని గట్టి నమ్మకం అని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులైన బాలు, బుజ్జి దంపతుల్లో సంబురం కనబడుతోందని తెలిపారు. శనివారం మండల పరిధిలోని శంకరయ్య పల్లి తండా లో బాలు, బుజ్జి దంపతులు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లును తన చేతుల మీదుగా ప్రారంభించడం సంతోషకరంగా ఉందన్నారు. అనంతరం బాలు బుజ్జి దంపతులకు నూతన వస్త్రాలు అందజేశారు. వారితో కలసి భోజనం చేశారు. సొంత చెల్లెలు ఇంటి గృహ ప్రవేశానికి వచ్చిన ఆనందం కలిగిందని సంతోషం వ్యక్తం చేశారు. మిగతా లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణం పూర్తి చేసేలా అధికారులు ప్రోత్సహించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తుందన్నారు. గత ప్రభుత్వాలు పేదలకు ఒక్క ఇల్లు కూడా నిర్మించిన పాపాన పోలేదని అన్నారు. అనంతరం గిరిజనులతో కలిసి డ్యాన్స్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి, మున్సిపల్ చైర్మెన్, పుష్పాలత కౌన్సిలర్ చైతన్య చౌహన్, రమేష్, రహీం, కాంగ్రెస్ నాయకులు అల్వాల్ రెడ్డి పాల్గొన్నారు.,

## అయ్యప్ప స్వామి పూజలో పాల్గొన్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

జడ్చర్ల నవంబర్ 15, (నిజం చెపుతాం) జడ్చర్ల పట్టణంలో బీఆర్ఎస్ నాయకుడు సురేష్ స్వామి నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు డా.సి.లక్ష్మారెడ్డి గారు పాల్గొన్నారు. అయ్యప్ప స్వాములతో కలిసి బిక్ష (భోజనం) చేశారు.స్వామివారి పడిపూజ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని...ప్రజలపై అయ్యప్ప స్వామివారి కృప ఎల్లపుడూ ఉండాలని కోరుకున్నట్లు మాజీ మంత్రి తెలిపారు... ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య మున్సిపల్ వైస్ చైర్మన్ పాలాది సారిక రామ్మోహన్ మాజీ మూడ డైరెక్టర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు



## బీసీ జేఏసీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ



జడ్చర్ల నవంబర్ 15, (నిజం చెపుతాం)స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు విద్య%ఉ% ఉ ద్యోగాలలో చట్టబద్ధతతో కూడుకున్న 42 శాతం రిజర్వేషన్లు అమలు చేశాకే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ జాగృతి సేన, జడ్చర్ల, బీసీ జేఏసీ, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో, సంతకాల సేకరణ, మరియు సామాజిక న్యాయ ధర్మదీక్ష కార్యక్రమం రేపు ఆదివారం 16బి11బి25తారీకు ఉదయం 9గంటలనుండి సాయంత్రం నాలుగు గంటల వరకు జడ్చర్ల పట్టణం లోని ధర్నా చౌక్ సిగ్నల్గడ్డదగ్గరనిర్వహించబడును, కావునబీసీ జేఏసీనాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు, బీసీ జాగృతిసేననాయకులు,ప్రజాసంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము.

## మృతుని కుటుంబానికి సహాయంగా 100 కేజీల బియ్యం అందజేత

**- మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్**



చౌటుప్పల్,నవంబర్15(నిజం చెపుతాం): చౌటుప్పల్ మున్సిపల్ పరిది తాళ్లసింగారం గ్రామం 2వ వార్డులో ఇటీవల మరణించిన మట్టపల్లి యాదయ్య కుటుంబానికి మాజీ సర్పంచ్ మరియు చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్100 కేజీల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దొనకొండ కృష్ణ,కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపల్లి శ్రీశైలం,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొనకొండ బాలయ్య,బొంగు లక్ష్మయ్య,గ్రామ పెద్దలు దొనకొండ శీను,మట్టపల్లి యాదగిరి,నాగిళ్ల భూపాల్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిలిచిపోయిన మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ



ఆలేరు నవంబర్ 15 (నిజం చెపుతాం) ఆలేరు పట్టణంలో టెక్నికల్ సమస్యల కారణంగా నిలిచిపోయిన మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను తిరిగి అందించే కార్యక్రమం జరిగింది.ఈ పట్టాలను ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న చేతుల మీదుగా ఆలేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఏ.ఎజాస్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్,ఎమ్ఎస్.విజయ్కుమార్,7వ వార్డు కాంగ్రెస్ ఇంఛార్జ్ గంధమల అశోక్,కాసుల భాస్కర్,పాము అనిత,సుక్క రామస్వామి,జెట్ట సిద్దులు,వెంురిగాడి సాయిరాం,ఎండి.షబ్బీర్,దూసరి మురళి తదితర నాయకులు పాల్గొన్నారు.

## సూపర్ స్టార్ కృష్ణ 3వ వర్ధంతి సందర్భంగా పండ్లు,బ్రెడ్ పంపిణీ

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:నవంబర్ 15(నిజం చెపుతాం) స్వర్గీయ సినీ నటుడు సూపర్ స్టార్ కృష్ణ 3వ వర్ధంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా రాయగిరిలో వృద్ధాశ్రమంలో పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిట్టల బాలరాజ్ మాట్లాడుతూ...మాజీ పార్లమెంట్ సభ్యులు సూపర్ స్టార్ కృష్ణ సినీ రంగంలో ఒక అల్లూరి సీతారామరాజు చిత్రంలో కార్మికుల గురించి ఆనాడు తీసిన ఘనత వ్యవసాయం గురించి పాడిపంటలు లాంటి మంచి చిత్రాలు తీసిన 365 చిత్రాలు తీసిన ఘనత మా తెలుగు చలనచిత్ర రంగంలో 70ఎంఎం ఈస్ట్ మాన్ కలర్,స్టీరియో ఫోన్ కి సౌండ్స్ ఎన్నో చిత్రాలు మొదటగా తీసిన నావ్యక్తి కృష్ణ ఆపదల్లో ఉన్నవారికి ఆదుకోవడం వరద బాధితుల సహాయం మరెన్నో కార్యక్రమాలు చిత్ర సీమకు పరిచయం చేసినరూ అలాగే అతని వారసుడు సూపర్ స్టార్ మహేష్ బాబు,పేద ప్రజలకు చిన్న పిల్లలకు ఐదు వేల మందికి గుండె ఆపరేషన్లు ఆంధ్ర,తెలంగాణ రాష్ట్రంలో ఉచిత వైద్య సౌకర్యాలు కల్పించారు.కొన్ని ఊర్లు దత్తత తీసుకున్నారు,రాబోయే రోజుల్లో ఒక మరెన్నో కార్యక్రమాలు పేద ప్రజలు సహాయ కార్యక్రమాలు చేస్తారని అన్నారు.జిల్లా ఫ్యాన్స్ అధ్యక్షులు నాగే ల్లి శ్రీనివాస్ రెడ్డి,దండు నరేష్,ఎండి.షఫీ,కృష్ణ బాలరాజ్,రమేష్ ప్రేమ్, జానీ,తుమ్మల గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

**- ఎంపీఓ వేజన్న..**



విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలని ఎంపీఓ వేజన్న కస్తూర్బా పాఠశాల ఎస్ ఓ రేఖకు సూచించారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆయన సందర్శించారు. విద్యార్థినిలకు తయారుచేసిన భోజనాన్ని, స్టోర్ రూమ్ లో నిల్వ ఉన్న పండ్లు, కూరగాయలను బియ్యాన్ని పరిశీలించారు. విద్యార్థినిలు పరిశుభ్రతను పాటించే విధంగా ఉపాధ్యాయులు దృష్టి సారించాలని అదేవిధంగా పాఠశాల రికార్డులను పరిశీలించారు. తదనంతరం పాఠశాల ఆవరణాన్ని కిచెన్ రూమ్,టాయిలెట్స్ ను పరిశుభ్రంగా ఉండే విధంగా పాఠశాల స్కావెంజర్ ప్రత్యేక దృష్టి సారించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ మ్యాపింగ్ పనులపై అదనపు కలెక్టర్ కీలక సూచనలు





ఆలేరు, మేజర్ న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి.వీరారెడ్డి శనివారం ఆలేరు తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి పలు విభాగాలను పరిశీలించారు.ప్రత్యేకంగా ఓటర్ మ్యాపింగ్ పనుల పురోగతిని వివరంగా సమీక్షించారు.సమీక్ష సందర్భంగా ఓటర్ జాబితాలు,మ్యాపింగ్ అప్డేట్స్,గ్రౌండ్ లెవెల్ వెరిఫికేషన్ నివేదికలను పరిశీలించిన అదనపు కలెక్టర్,సంబంధిత బి.ఓలు మరియు బి.ఎల్.ఓ సూపర్వైజర్లకు పనులను అత్యంత త్వరితగతిన పూర్తి చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు.ఎన్నికల సంబంధిత పనుల్లో ఏ విధమైన నిర్లక్ష్యం ఉండకూడదని,ప్రజల వివరాలను ఖచ్చితతతో నమోదు చేయాలని ఆయన సూచించారు.అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నేపథ్యంలో కార్యాలయ సిబ్బంది తమ తమ రికార్డులు,డేటా అప్డేట్లను సమగ్రంగా సమర్పించారు.ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా సాగేందుకు అధికారులు కట్టుబడి ఉన్నట్లు తెలియజేశారు.

## తెలంగాణ బహుజన పార్టీల కూటమి ఏర్పాటు.




సోమాజిగూడ, నవంబర్ 15(నిజం చెప్తాం): బహుజన రాజ్యాధికారమే ఏకైక లక్ష్యంగా పని చేస్తున్న పార్టీలన్నింటిని ఏకతాటి పైకి తెచ్చి తెలంగాణ బహుజన పార్టీ ల కూటమిని ఏర్పాటు చేయడం పట్ల అంబేద్కర్ యొక్క మనవడు భీమ్ రావ్ యశ్వంత్ అంబేద్కర్ హర్షం వ్యక్తం చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ రాష్ట్ర ఆర్ పి ఐ శాఖ అధ్యక్షుడు గాలి వినోద్ కుమార్ అధ్యక్షత వహించిన బీసీలకు విద్య,ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు సాధించడం, 2028 లో బహుజన రాజ్యాధికారం సాధించడం ఎలా అన్న అంశాలపై ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రం లోనే కాక దేశంలో కూడా బహుజనులకు రాజ్యాధికారం దక్కడం కోసం భావ సారూప్యం, ఇదే లక్ష్యం తో పని చేస్తున్న అన్ని పార్టీ లను, సంస్థ లను ఒకే గొడుగు కిందకు తెస్తామని ఆయన పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రం లో ప్రతీ విషయం లో మూడు పార్టీ లే కనిపిస్తున్నాయని, నాలుగో శక్తిగా, బహుజనుల గొంతుకగా ఈ కూటమి పనిచేస్తుందన్నారు.బహుజనుల సమస్యల పరిష్కారం విషయంలో మూడు పార్టీ లు వైఫల్యం చెందాయని అన్నారు. జనవరి 3 న బహుజన మహిళలతో సరూర్ నగర్ స్టేడియం లో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.రానున్న జి హెచ్ ఎం సి ఎన్నికల్లో ఆర్ పి ఐ పోటీ చేస్తుందని, ఒక మహిళను మేయర్ చేయడం కోసం పోరాటం చేస్తామన్నారు.దేశం లో నో ఈవీఎం, ఓన్లీ బ్యాలెట్ పేపర్ అన్న నినాదంతో ముందుకు వెళతామన్నారు.ఈ కార్యక్రమంలో పలు బహుజన పార్టీల నేతలు వీజీఆర్ నారగోని, నల్లా సూర్యప్రకాష్, కపిలవాయి దిలీప్ కుమార్,మేజర్ చంద్రకాంత్, ఈద శేషగిరి రావు, తీగల ప్రదీప్ గౌడ్,దండి వెంకట్,నూనె వెంకటస్వామి, పోతు అశోక్, లాలు నాయక్,కోట వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పెదపూడి రాజేష్ పుట్టినరోజు సందర్బంగా మియాపూర్ లో అన్న దాన కార్యక్రమం..



శేరిలింగంపల్లి, నవంబర్ 15 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – ప్రసాద్ ఫౌండేషన్ సభ్యులు మియాపూర్ 108 డివిజన్ ప్రగతి ఎంక్లేవ్ వాస్తవ్యుడు పెదపూడి రాజేష్ పుట్టినరోజు సందర్భంగా ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ రాజేష్ ను కలిసి హృదయపూర్వక జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ సందర్భంగా పెదపూడి రాజేష్ మియాపూర్ బొల్లారం చౌరస్తాలో అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ ప్రసాద్ టీం పాల్గొన్నారు.మియాపూర్ 108 డివిజన్ నుండి డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు, ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ , ఎం ఆర్ కె చౌదరి, వినోద్ చౌదరి, శ్రీను, సుదులగుంట్ల ప్రసాద్ చౌదరి, శ్రీకాంత్, పెద్దబాబు, మధు సుధన్ రెడ్డి, తులసి, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, పవన్, బాలు, అభిజిత్, రాము, లక్ష్మణ్, నరేష్ (నాని) లు పెదపూడి రాజేష్ పుట్టినరోజు సందర్భంగా ఆయనను కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. సాంప్రదాయ శాలువాతో పెదపూడి రాజేష్ ను సత్కరించడంజరిగింది.

## జన్ ఆరోగ్య కమిటీ సమావేశం



ంనాగారం నవంబర్ 15.నిజం చెపుతాం... జన్ ఆరోగ్య కమిటీ సమావేశం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం నాగారం యందు శనివారం నిర్వహించడం జరిగింది. ఈ కమిటీ సమావేశం లో మండల ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవల, నిధుల గురించి.గర్భిణీ, బాలింతల అంగన్వాడీ కేంద్రంలో గుర్తించబడిన మాల్ న్యూట్రిషన్, క్షయ, కుష్టువ్యాధి గ్రస్తుల వివరాలు తెలుసు కొని వారికి అందుతున్న ఆరోగ్య సేవల గురించి చర్చించడం జరిగింది.ఈ సమావేశంలో వైద్యాధికారి డాక్టర్ యనగందుల నాగరాజు, ఎంపిడిఓ భీమ్ సింగ్, సామాజిక అరోగ్య అధికారి మాలోతు బిచ్చునాయక్ డిప్యూటీ తహసిల్దార్ షాహిద్ బేగం,ఐసీడీసీ సూపర్ వైజర్ ప్రమీల, పీహెచ్ఎన్ఓ అరుణ కుమారి, సూపర్ వైజర్, వినోద, రామచంద్ర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

## శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో కార్తీక శనివారం ఏకాదశి పూజా కార్యక్రమాలు.



నేరేడుచర్ల, నవంబర్ 15/నిజం చెపుతాం న్యూస్: పాత నేరేడుచర్ల అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో కార్తీక శనివారం ఏకాదశి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించిన ఆలయ పూజారి బుజ్జయ్య అయ్యాగారు ఆంజనేయ స్వామికి ప్రత్యేక అలంకరణ, అభిషేకాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## రోడ్డు ప్రక్కన చెత్త వలన ప్రయాణికులకు ఇబ్బందులు

ంహుజూర్నగర్ మండలం నవంబర్ 15 నిజం చెపూతాం న్యూస్

హుజూర్నగర్ మండలం వేపల సింగారం మరియు మేళ్లచెరువు రహదారి పక్కన వ్యర్థ పదార్థాలు డంపింగ్ చేయడం వలన స్థానిక ప్రజలకు వాహనదారులకు ఇబ్బంది కలుగుతుంది రహదారులు చెత్త పోయడం వలన దాని నుంచి వచ్చే దుర్వాసన వలన ప్రయాణికులకు కష్టంగా మారింది నిత్యం రద్దీగా ఉండే ఈ మార్గంలో పరిశుభ్రత లోపించింది ఆ ప్రాంతాలలో వ్యర్థ పదార్థాలు వేయకుండా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు

# అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ



-సరి కొప్పుల భవేశ్ పుట్టినరోజు సందర్భంగా నేరేడుచర్ల, నవంబర్ 15/నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్ల హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాములకు మా అన్నదాన ప్రసాద వితరణ యూనివర్సల్ బేకరీ వారు సరి కొప్పులనాగేశ్వరరావుధర్మపత్ని విజయలక్ష్మి,కుమారుడు, భవేశ్ పుట్టినరోజు సందర్భంగా కూతురు చైత్రవారికుటుంబసభ్యులఆధ్వర్యంలోఅయ్యప్పస్వాములకుఅన్నదానంకార్యక్రమంనిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కొణతం కృష్ణారెడ్డి గురు స్వామిచిట్యాల శ్రీనివాస్ అయ్యప్ప స్వాములు వెంకటరమణారెడ్డి, మన్నెం దుర్గారావు, మంగలిగరి కిషోర్, తిరుపతిరావు, మచ్చ శ్రీనివాస్, గుంజ సురేష్, మహేష్, మంగళగిరి సాయి, రాకేష్, గోపి, రవి, భరత్, సుఖేందర్, రాము గౌడ్, సభ్యులు ఉప్పల లక్ష్మారెడ్డి, దేవులపల్లి శంకరాచారి, శ్రీనివాసరావు, రాంబాబు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ పద్మశాలి వనభోజనాలను విజయవంతం చేయాలి



హుజూర్ నగర్ నవంబర్ 15 నిజం చెపుతాం న్యూస్ పట్టణ పద్మశాలి సంఘ అధ్యక్షుడు బొడ్డు గోవిందరావు హుజూర్నగర్ పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో 16వ తారీకు ఆదివారం నాడు జరుగు కార్తీక మాస వనభోజన మహోత్సవ కార్యక్రమాన్ని పద్మశాలి కుల బాంధవులందరూ విచ్చేసి విజయవంతం చేయాలని పట్టణ పద్మశాలి సంఘ అధ్యక్షుడు బొడ్డు గోవిందరావు తెలియజేశారు. ఈ సందర్భంగా బొడ్డు గోవిందరావు మాట్లాడుతూ పట్టణ పద్మశాలి కుల బాంధవులకు కార్తీక మాసం ప్రత్యేకమైనటువంటిదని ఈ వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం ఎంతో సంతోషకరమని ఈ కార్యక్రమంలో ఉదయం పూట సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించుకుంటున్నామని అంతే కాకుండా కుల బాంధవులకు సాంస్కృతిక కార్యక్రమాలు ఆటలు పాటలు నిర్వహిస్తున్నామని గత సంవత్సరం 10వ తరగతిలో మెరిట్ విద్యార్థులకు పారితోషకాన్ని అందిస్తున్నామని ఈ వనభోజన కార్యక్రమానికి విచ్చేసి ఇట్టి కార్యక్రమాలు అన్నిటినీ పద్మశాలి కుల బాంధవులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గంజి శివ, కోశాధికారి నామని చంద్రశేఖర్,ఉపాధ్యక్షులు కలకుంట్ల సైదులు, స%శీ%గిశెట్టి వెంకటేశ్వర్లు, గుర్రం శ్రీనివాస్,దీకొండ వెంకటేశ్వర్లు, కొండా రాజేంద్రప్రసాద్ ప్రచార కార్యదర్శి పిండిప్రోలు కోటేశ్వరరావు, ముసిని రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# సత్యాగ్రహ న్యాయ పోరాట దీక్ష



హుజూర్ నగర్ నవంబర్ 15 నిజం చెపుతాం
న్యూస్ జాతీయ బిసిసంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఎంపీ అధ్యక్షంలో
రేపు ఇందిరా పార్క్ వద్ద విద్యా, ఉద్యోగ, రాజకీయాలలో
బీసీలకు 42% రిజర్వేషన్ ద్యేయంగా జరుగుతున్న న్యాయపోరాట దీక్ష కు సంఘీభావం తెలుపు16 / 11 / 25 ఆదివారం
సమయం : ఉదయం 10 : 00 గం ఎఎలకు
జాతీయ బిసిసంక్షేమ సంఘం (సూర్యాపేట జిల్లా హుజూర్నగర్)ఆధ్వర్యంలో
హుజూర్నగర్ పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు దీక్ష కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.
కావునజి
బీసీమేధావులు, అఖిలపక్షం నాయకులు, పెద్దలుఎస్సీ ఎస్టీమైనారిటీ అన్ని కుల సంఘాల నాయకులు,మద్దతుదారులు
ఈ సమాచారాన్ని
ఆహ్వానంగా భావించి
ఈ కార్యక్రమం
విజయవంతం చేయగలరు అని
ధూళిపాల శ్రీనివాసరావు
జాతీయ బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు
మరియు హుజూర్నగర్ పట్టణ మండల , నియోజకవర్గ కమిటీలు

# నిర్దోషిని శిక్షింపరాదు




హుజూర్ నగర్ నవంబర్ 15 నిజం చెపుతాం న్యూస్ వందమంది దోషులు శిక్ష నుండి తప్పించుకున్నా పర్వాలేదు కానీ ఒక్క నిర్దోషి కూడా శిక్షింప పడకూడదనేది సహజ న్యాయ సూత్రమని ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీనా లు పేర్కొన్నారు. శనివారం స్థానిక కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యేక లోక్ అదాలత్ లో వారు కక్షిదారులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నిందారోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి దోషా కాదా అని తేల్చడానికి సుదీర్ఘమైన న్యాయ ప్రక్రియను కొనసాగించవలసి ఉంటుందనీ అందువల్ల న్యాయస్థానంలో కేసులలో తీర్పులు వెలవడడానికి కాలయాపన జరుగుతుందని వారు తెలిపారు. ఒక వ్యక్తి మీద నిందారోపణ రుజువైతే తప్ప శిక్షించడం సాధ్యం కాదన్నారు. ఏడాదికి ఏడాది కేసుల సంఖ్య విపరీతంగా పెరుగుతుండటం అందుకు అనుగుణంగా జడ్జీల సంఖ్య న్యాయ శాఖ సిబ్బంది సంఖ్య పెరగకపోవడం కూడా పెండింగ్ కేసుల భారం పెరగడానికి ముఖ్య కారణమైందన్నారు. పెండింగ్ కేసుల భారాన్ని తగ్గించడానికి త్వరితగతిన సత్వర న్యాయం పొందడానికి లోక్ అదాలత్ లే శరణ్యమన్నారు. లోక్ అదాలత్ లో రాజీ పడడం మూలంగా కక్షిదారుల సమయం, డబ్బు ఆదా కావడంతో పాటుగా కక్షిదారుల మధ్య కక్షలు కార్పన్యాలు వైదొలగి స్నేహ సంబంధాలు ఏర్పడతాయన్నారు. అలాగే కేసును కోర్టులో దాఖలు చేసే సమయంలో కక్షిదారుడు కోర్టుకు చెల్లించిన కోర్టు ఫీజును లోక్ అదాలత్ లో రాజీ చేసుకోవడం మూలంగా తిరిగి పొందవచ్చునన్నారు. అలాగే రాజీపడిన కేసులలో అప్పీలు చేసుకునే అవకాశం లేదని లోక్ అదాలత్ తీర్పే అంతిమమైన తీర్పుని న్యాయమూర్తులు వివరించారు. ఈ లోక్ అదాలత్ లోక్రిమినల్ కేసులుసివిల్ కేసులు రాజీ కాగా వాటిని కొట్టివేస్తూ న్యాయమూర్తులు తీర్పులు వెలువరించారు. అలాగే వివిధ కేసులలో నిందితులు న్యాయమూర్తుల ఎదుట తమ తమ నేరాలను అంగీకరించడంతో రూపాయలను జరిమానా గా విధించి అట్టి జరిమానా పైకాన్ని ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలంటూ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు చక్రాల వెంకటేశ్వర్లు, షేక్ సైదా హుస్సేన్, సీనియర్ న్యాయవాది కాల్వ శ్రీనివాసరావు, ఎంఎస్ రాఘవరావు, శ్రీను నాయక్, పిడమర్తి చంద్రయ్య, జుట్టుకొండ సత్యనారాయణ, రామినేని వెంకటేష్, భూక్య నాగేశ్వరరావు, వట్టికూటి అంజయ్య, అడవి రాముడు, న్యాయశాఖ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# సహస్రనామ పల పుష్పార్చన కార్యక్రమం



హుజూర్నగర్ మండలం నవంబర్ 15 నిజం చెపుతాం న్యూస్ రూరల్ హుజూర్నగర్ మండలం బురుగడ్డ గ్రామం లో వేచి ఉన్న శ్రీ ఆదివారహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి ఆలయం నందు బహుళ ఏకాదశి సందర్భంగా 37వ సహస్రఫల పుష్పార్చన కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమం అంకిత నాగేంద్రరావు శివ జ్యోతి దంపతులు మరియు బిట్టు గౌతమ్ సత్య శ్రీ దంపతులు కర్కాల గూడెం వాస్తవ్యులు కలిసి సహస్రనామ పల పుష్పార్చన మరియు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు ఆలయ అర్చకులు ముదుంబై హరీష్ కుమార్ ఆచార్యులు మరియు సాంబయ్య వీరస్వామి సురభి సైదులు ప్రదీప్ కుమార్ పర్వతాలు ప్రేమ్ కుమార్ జి నరేందర్ మహేష్ కుమార్ మరియు మండల భక్తుడు ఆలయ సిబ్బంది వై కిరణ్ గౌడ్ రమేష్ వై ఉపేందర్ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతంగా నిర్వహించడం జరిగింది

# పీఎం ఆవాస్ యాప్ ఆన్లైన్ ప్రక్రియ పరిశీలించిన ఎంపీఓ







## - మండలంలో జరుగుతున్న శానిటేషన్ పనులు, నర్సరీలు పరిశీలన

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ : పినపాక నవంబర్ 15 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం పేదలు, ఆర్థికంగా బలహీన వర్గాలకు గృహాలను అందించడం లక్ష్యంగా పీఎం ఆవాస్ యాప్ లో ఆన్లైన్ చేస్తున్నామని పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు తెలిపారు. శనివారం ఆయన పినపాక మండల పరిధిలో చెగర్శల, దుగినేపల్లి , జానంపేట, పాండురంగాపురం గ్రామపంచాయతీలో ఆయా గ్రామ సెక్రెటరీ తో కలిసి పర్యటించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పీఎం ఆవాస్ యాప్ ఆన్లైన్ పోర్టల్ ద్వారా, అర్హత కలిగిన లబ్ధిదారులను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం దుగినెపల్లి, జానంపేట జిపి లలో నర్సరీ ఇలాంటి పరిశీలించారు. రోడ్డు ఇరువైపులా పిచ్చి మొక్కల తొలగింపు కార్యక్రమాన్ని జానంపేటలో పరిశీలించారు. చెగర్శల గ్రామంలో డంపింగ్ యార్డ్ పరిశీలించారు. సెక్రటరీలు తమ విధులలో అలసత్వం వహించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీలు ఖాజా హుస్సేన్, ఆదినారాయణ, సాంబశివరావు, అశోక్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ పేరుతో దళితుల ఐక్యత పై దేశవ్యాప్త కుట్ర




భద్రాచలం నవంబర్ 15(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:మోడీ, బీజేపీ, ఎస్సీ వర్గీకరణ పేరుతో దళితుల ఐక్యత పై దేశవ్యాప్త కుట్ర ఇది చరిత్రలోనే అతి పెద్ద రాజకీయ కుట్ర!!మిత్రులారా అసలు ఈ ఎస్సీ వర్గీకరణను శాంపుల్ గా పంజాబ్ హర్యానాలో మొట్టమొదటిగా ఈ దేశంలో చేసింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే, బీజం కాంగ్రెస్ పార్టీ వేస్తే దీన్ని దేశం మొత్తం చేశాడు మన మోడీ సాబ్, దేశంలో అందరికన్నా ముందుగా ఎస్సీ వర్గీకరణ తెలంగాణ రాష్ట్రం చేయడం, దాన్ని కర్ణాటక కాంగ్రెస్ సర్కార్ ఫాలో అవ్వడం, దేనికి నిదర్శనం? రాహుల్ గాంధీకి ఇదంతా తెలిసే జరుగుతా ఉందా? ఎస్సీ వర్గీకరణ అనేది సామాజిక న్యాయం అని డప్పు కొట్టుకునే రేవంత్ రెడ్డి, ఈ యొక్క సామాజిక న్యాయం ఎస్సీలకు రిజర్వేషన్ పేరుతో పడేసే కేవలం ఎంగిలి మెతుకుల్లోనేనా? ఈ దేశ సంపద, ముఖ్యమంత్రి పదవి,,మంత్రి పదవులు ఈ దేశ పరిశ్రమలు జడ్జెస్ నియామకాలు, పరిశ్రమల్లో అక్కర్లేదా? రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి.నిజానికి ఎస్సీ వర్గీకరణ వల్ల వందలో నలుగురికే బెనిఫిట్ జరుగుతోంది, ఈ వందలో నలుగురికి ఇచ్చే ఈ ఈ ఫలాలను దేశవ్యాప్తంగా ఎస్సీ లిస్టులో ఉన్న 1108 ఎస్సీ కులాలకు ఎలా పంచుతారు మోడీ, అలాగే ఈ నాలుగు సీట్లను తెలుగు రాష్ట్రాల్లో 59 ఎస్సీ కులాలకు చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఎలా పంచుతారు? ఇది దళితుల ఐక్యతపై కుట్ర కాదా అని ప్రశ్నిస్తూ ఉన్నాను, చంద్రబాబు మాల సామాజిక వర్గం పై ప్రగతించుకుంటే, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలలపై తనకు ఏ విధమైన ఈర్ష ద్వేషాలు ఉన్నాయో చేసి చూపించాడు, మాలల హోల్సేల్ మేనమామ మాలలకు అన్యాయం జరుగుతున్న ముద్దులతో సరిపెట్టేసాడు తప్ప ఈనాటికీ స్పందించలేదు, ఎస్సీ వర్గీకరణ చట్టాలు అయిపోయినవి కదా, ఇక చేసేదేముందని అనుకోకండి మిత్రులారా, ప్రజల తలుచుకుంటే ఏ చట్టాలైన ప్రజాస్వామ్యంలో వెనక్కి తీసుకోవాల్సిందే, తెలుగు రాష్ట్రాల్లో అన్ని రాజకీయ పార్టీలు మాల సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసి తొక్కేస్తా ఉంటే మాల ప్రజా ప్రతినిధులు నోరు మెదపకపోవడం, ఘోరం అన్యాయం, చెంచా గిరికి అలవాటు పడ్డ మాల నాయకులు రాజకీయ పార్టీలకు విశ్వాసంగా ఉన్నారే తప్ప జాతి పట్ల విశ్వాసంగా లేరన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలి, రిజర్వేషన్లు బెనిఫిట్ పొందిన మాల ఉద్యోగుల రా మాల జాతిని తొక్కేస్తా ఉన్నారు ఇకనైనా కళ్ళు తెరిచి బయటకు రండి మా ఈ పోరాటానికి మద్దతు ఇవ్వండి, తెలుగు రాష్ట్రాల్లో ఏ నాడు ఎదుర్కొనటువంటి గడ్డు పరిస్థితిని మాల సామాజిక వర్గం శనివారం ఎదుర్కొంటూ ఉంది, పూర్తిగా తెలుగు రాష్ట్రంలో మన కులం యొక్క ఉనికిని కోల్పోయాం , శాంతియుత పోరాటానికి సిద్ధం కండి మిత్రులారాఈ కార్యక్రమంలో, పల్లంటి రమేష్,అల్లాడి పాల్ రాజు, బొజ్జ వెంకటేశ్వర్లు, చిట్టి రాజారత్నం, బాబు, బండి కళ్ళ రవిబాబు,బత్తుల రమేష్ , బిట్ర సాయి బాబుబల్లెం లక్ష్మణ్, కనపర్తి రాజారావు,నెల్లి సూరిబాబు,కనికెళ్ల నానితదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానంతో ప్రీటెస్ట్ జన గణనను సమర్థంగా నిర్వహిస్తున్నాం



## - తహసిల్దార్ గోపాలకృష్ణ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ పినపాక: నవంబర్ 15 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం సాంకేతిక పరిజ్ఞానంతో ప్రీటెస్ట్(ముందస్తు పరిశీలన సర్వే) జన గణనను సమర్థంగా నిర్వహిస్తున్నామని పినపాక తహసిల్దార్ గోపాలకృష్ణ తెలియజేశారు. శనివారం నుండి ప్రారంభమైన సర్వేను ఆయన పినపాక మండలం ఈ బయ్యారం, పినపాక, తోగుడెం గ్రామాలలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2027లో నిర్వహించే జన గణన కోసం ముందస్తు సర్వే నిర్వహించేందుకు దేశ వ్యాప్తంగా నాలుగు చార్జెస్ మండలాలను ఎంపిక చేయగా, ఇందులో పినపాక మండలం ఒకటన్నారు. ముందస్తు సర్వే పూర్తిగా డిజిటలైజేషన్ ద్వారా జరుగుతుందన్నారు. గతంలో జన గణన మ్యాప్ల ద్వారా జరిగేదన్నారు. ప్రస్తుతం డిజిటల్ లేఅవుట్, హెచ్ఎల్ఓ యాప్ ద్వారా చేస్తున్నట్టు తెలిపారు. ఈ సర్వే కోసం ఈ ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ పూర్తి చేసామని తెలిపారు. శిక్షణ పొందిన ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు ఈ నెల 15(శనివారం) నుంచి 30 వరకు ఎంపిక చేసిన గ్రామాల్లో ప్రతి ఇంటిని సందర్శించి జియో ట్యాగింగ్ చేస్తున్నారని తెలిపారు. జియో ట్యాగింగ్ చేసిన ఇంట్లోని వసతుల వివరాలను నమోదు చేస్తున్నట్లు తెలిపారు . వచ్చే ఏడాది జనవరి, ఏప్రిల్ మధ్య కాలంలో కుటుంబ సభ్యుల వివరాలపై సర్వే చేయాలన్నారు.ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే ముందస్తు సర్వేను ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు పక్కాగా నిర్వహించాలని తెలిపారు. సర్వే నిర్వహణలో వచ్చే సందేశాలు, సాంకేతిక సమస్యలు పరిష్కరించేందుకు టెక్నికల్ అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. సర్వేలో తలెత్తిన సమస్యలను టెక్నికల్ అధికారుల దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తారన్నారు. ముందస్తు సర్వేను ప్రత్యేక శ్రద్ధతో చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టాటిస్టికల్ డిప్యూటీ డైరెక్టర్ డి సుబ్బరాజు , స్టాటిస్టికల్ ఆఫీసర్ సిహెచ్ సతీష్, కుమారి హిమవర్ష, కుమారి హరిత, ఏ వినయ్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీర్స ముండా 150 జయంతి వేడుకలు



చర్ల నవంబర్ 15 (నిజం చెపుతాం) మండల కేంద్రంలో జేఏసీ ఆధ్వర్యంలో బీర్స ముండా 150వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆదివాసీ జేఏసీ చైర్మన్ తాటి. రామకృష్ణ మాట్లాడుతూ బిర్స ముండా అతి చిన్న వయసులోని ఆంగ్లేయులపై పిడికిలి బిగించిన ఆయన ధైర్య సాహస పోరాటాలు చేశారని ఆయన కు భారత్ ప్రభుత్వం జన్ జాతియ గౌరవ్ దివస్ సత్కరించిప్రకటించింద ని అన్నారు18 వ శతాబ్దంలో ఆదివాసులపై ఆంగ్లేయులు చేస్తున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తూ ఉద్యమానికి తెరలేపిన మొదటి ఆదివాసి ఉద్యమ నాయకుడు బిర్సా ముండా అన్నారు ఆదివాసుల హక్కులు మా రాజ్యం అనే నినాదంతో ఆదివాసి మొదటి స్వతంత్ర సమరయోధుడిగా గుర్తింపు చెంది న ఉద్యమకారుడని ఆ మహనీయుడిని గుర్తు చేసుకుంటూ ఆయన బాటలోనే యువత ఉద్యమం చేయాలని. పిలుపునిచ్చారు పిలుపునిచ్చారుభారత ఆదివాసి గిరిజన ఉద్యమానికి ప్రాణం పోసిన మహోన్నత వీరుడు గిరిజనుల స్వాతంత్రం యుద్ధ దిక్సూచి ప్రేమతో ప్రజల హక్కుల కోసం అహర్నిశలు పోరాడిన మహనీయుడు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయిఆయన చూపిన ధైర్యం నిస్వార్థ సేవా మార్గం పోరాటం గిరిజనుల గౌరవం అణగారిన వర్గాల హక్కుల కోసం నిబద్ధత ముందుకు సాగిన పోరాటం నేటికీ మనకు ఆదర్శం ప్రతి ఒక్కరు బీర్స ముండా పోరాట ఉద్యమాలు ఆదర్శంగా తీసుకొని ఆదివాసి చట్టాలు హక్కుల సంస్కృతి సంప్రదాయాల అభివృద్ధి కోసం పోరాడాల్సిన అవసరం ఉందని ఆదివాసి సమాజానికి తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఆదివాసి నాయక్ పోడు సంఘం రాష్ట్ర నాయకులు పున్నం. రామకృష్ణ. నూగూరు తాలూకా మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప. శ్రీనివాస్ ఆదివాసి మహిళా నాయకురాలు భీరబోయిన. రాణి గొండ్వాన సంక్షేమ పరిషత్ వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం. వరప్రసాద్. ఆదివాసి విద్యార్థి జేఏసీ కో కన్వీనర్ ఇర్ప. ప్రకాష్ తిప్పాపురం మాజీ సర్పంచ్ కారం. కన్నారావు మాజీ మత్స్య సొసైటీ చైర్మన్ శ్యామల. లక్ష్మణ్ ఆదివాసీనియర్ ఉద్యమకారులు.యాలం. నరసింహారావు కారం.విజయ్ పొడెం.జగదీష్ బిరబోయిన. శేఖర్ మడకం. రాజశేఖర్. తాటి. శ్రీను ఇరుప.రామకృష్ణ కనితి కనితి.శ్రీను యలగాల. త్రిమూర్తులు. యలకం. ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల సంక్షేమం,అభివృద్ధే.. పోలీసుల ప్రధాన లక్ష్యం..





**-అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్..**

చర్ల నవంబర్ 15 (నిజం లక్ష్యమని ఏజెన్సీ ఆదివాసి ప్రజల చెపుతాం) ఏజెన్సీ ఆదివాసి ప్రజల సంక్షేమ అభివృద్ధియే జిల్లా పోలీస్ ల లక్ష్యమని అడిషనల్ ఎస్పీ ఆపరేషన్ నరేందర్. ఈ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ అన్నారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు చర్ల మండలంలోని ఛత్తీస్గఢ్ రాష్ట్ర సరిహద్దు గ్రామాలైన బక్కచింతలపాడు,కిష్టారంపాడు,వీరాపురం,రాళ్ళపురం,తిమ్మిరిగూడెం,కమలాపురం గ్రామాల ప్రజలకు తిమ్మిరిగూడెంలో ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఓఎస్డి నరేందర్,భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ శనివారం సందర్శించారు సిఆర్పిఎఫ్ 141 బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ వివేక్ రంజన్,.సీఐ రాజు వర్మ,ఎస్సైలు నర్సిరెడ్డి,కేశవ ఇతర పోలీస్ అధికారులు,సిబ్బందితో కలిసి మావోయిస్ట్ ప్రభావిత ఆరు గ్రామాల్లోని 250 కుటుంబాలతో సమావేశమయ్యారు.మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసిస్తున్న ఈ ఆరు గ్రామాల ప్రజలకు ఎన్ ఈ ఎస్ టి ఎల్ ఈ కంపెనీ వారి సహకారంతో నిత్యావసర వస్తువులను అందించారు.ఈ సందర్భంగా ఓఎస్డి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సారథ్యంలో ఏజెన్సీ ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని,మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీలకు విద్య,వైద్యం,రవాణా వంటి కనీస సౌకర్యాలను కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు.ఇందులో భాగంగానే జిల్లాలో ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటివరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు.అనంతరం ఏఎస్పీ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే అదీవాసీ ప్రజలు తమ ఆరోగ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.దోమల వలన డెంగీ,మలేరియా వంటి విషజ్వరాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.అభివృద్ధి నిరోధకులైన నిషేదిత మావోయిస్టులకు ఎవ్వరూ సహకరించవద్దని కోరారు.ప్రత్యక్షంగానైనా,పరోక్షంగానైనా మావోయిస్టులకు సహకరిస్తే,అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొనబడతాయని అన్నారు.మారుమూల ఏజెన్సీ ప్రజలకు నిత్యావసర వస్తువులను అందించడానికి ముందుకొచ్చిన ఎన్ ఈ ఎస్ టి ఎల్ ఈ కంపెనీ వారికి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# టిఆర్ఎస్ (డి)తెలంగాణ ఉద్యమకారుల కు మద్దతు



భద్రాచలం నవంబర్ 15(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఆర్ఎస్ (డి)తెలంగాణ ఉద్యమకారుల కోసం పోరాటం చేస్తుంది. తెలంగాణ ఉ ద్యమకారులు తెలంగాణ ఉద్యమ సమయంలో తమ ప్రాణాలను సహితం లెక్కచేయకుండా, కుటుంబాలను విడిచిపెట్టి, జైలు పాలై ఎన్నో కేసులు బనాయించుకొని ఇబ్బందులు పడుతుంటే వారి సమస్యను పట్టించుకున్న నాధుడే లేడు. అందుకే తెలంగాణ ఉద్యమకారుల కోసం టిఆర్ఎస్ ( డి) పార్టీ ఉద్యమం చేయాలని నిర్ణయించుకున్నది.తెలంగాణ ఉద్యమకారులకు ఇండ్ల స్థలం కేటాయించడంతోపాటు ఇండ్లు నిర్మించాలని, వారికి నెలకు 25 వేల రూపాయలు జీతముగా చెల్లించాలని, వారి కుటుంబ సభ్యులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించాలని, వారికి ఉచిత వైద్యం, అదేవిధంగా కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ఉచిత విద్య కల్పించాలని టిఆర్ఎస్ ( డి) డిమాండ్ చేస్తున్నట్లు ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు.

# స్ఫూర్తి ప్రదాత "బిర్సాముండా"...

**- మండల కేంద్రంలో బిర్సా ముండా జన్మదిన వేడుక జయప్రదం**
**- ఆదివాసీ జేఏసీ మండల అధ్యక్షుడు: కల్లూరి నరసింహారావు...**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ అశ్వాపురం నవంబర్ 15 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మండల కేంద్రంలో గల చింతిర్యాల క్రాస్ రోడ్డు నందు ఆదివాసీ కార్యాలయంలో ఆదివాసిల ముద్దుబిడ్డ, స్ఫూర్తి ప్రదాత బిర్సాముండా 150 వ జయంతి వేడుకలను ఆదివాసీ జేఏసీ తరుపున మండల అధ్యక్షుడు కల్లూరి నరసింహారావు నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,పట్టమని పాతికేళ్ళుయినా రాకముందే ఆగ్లేయులపై పిడికిలి బిగించి పోరాటం చేసిన యోధుడు బిర్సాంముండా అని,భారత ప్రభుత్వం నవంబర్ 15 తేదీన ఆయన జయంతి సందర్భంగా జన్ జాతీయ గౌరవ్ దివస్ గా ప్రకటించిందని,బిర్సాముండా 1875 లో జార ఖండ్ ప్రాంతంలో ఉలిహాట్ గ్రామంలో జన్మించి 1894 లో ఆగ్లేయుల పై తన బృందం తో పోరాటం చేసి వారి ఆస్తులను కొల్లగొట్టి బ్రిటీష్ వారికి సింహ స్వప్నం గా తయారయ్యాడని తెలిపారు. 1990,జూన్ 9న ఆయన జైల్లో తుది శ్వాస విడిచారు. బ్రిటీష్ వారి విష ప్రయోగం వలన ఆయన మృతి చెందినట్టు ఆధారాలు చెపుతున్నాయని అన్నారు.గిరిజన వీరులు స్వాతంత్రం కోసం తమ సంప్రదాయాల పరిరక్షణ కోసం పోరాడారని ఆ పోరుబాటలో బిర్సా ముండా, కొమరం భీం,అల్లూరి సీతారామరాజు,కుడుముల పేద బయన్న,చెంచు మల్లు దొర, ఘటం దొర,వంటి వారు తమ ప్రాణాలను పణంగా పెట్టారని ,అయినప్పటికీ కొందరి త్యాగాలకు చరిత్ర లో సరైన స్థానం దక్కలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తోకల చంద్రశేఖర్, ఆదివాసి సీనియర్ నాయకులు చాప మూతయ్య, బండ్ల మునేశ్వరరావు, బోడిక వెంకటేశ్వర్లు,పోడియం అనిల్, చింత వెంకటేశ్వర్లు యువత పాల్గొన్నారు.

# కరాటే పోటీలలో మణుగూరు విద్యార్థుల ప్రతిభ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మణుగూరు నవంబర్ 15 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం నల్గొండలోని దేవరకొండలో జరిగిన నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ 2025 లో మణుగూరు విద్యార్థులు ప్రతిభ చూపించి పతకాలు సాధించారు అని మణుగూరులోని లేడి సీనియర్ కరాటే మాస్టర్ కాశీమల్ల పద్మ (బ్లాక్ బెల్ట్ 3వ డాన్) తెలియజేశారు. బ్లాక్ బెల్ట్ కటా బాలికల విభాగంలో గుగులోత్ రిషిక బంగారు పతకం, బ్రౌన్ బెల్ట్ బాలుర విభాగంలో నామా. విగ్నేష్ బంగారు పతకం. బ్లూ బెల్ట్ బాలికల విభాగంలో గుగులోత్. ధృవిక బంగారు పతకం, వైట్ బెల్ట్ బాలికల విభాగంలో గంగాపురి. సాత్విక ద్వితీయ పతకం, మరియు గ్రేస్ మిషన్ స్కూల్ విద్యార్థులు విశాల్ వర్మ, ఆదిత్యదొర, గౌతమ్, ఇస్సాక్, శ్రీనిషాంత్, నాగ విగ్నేష్ విద్యార్థు బంగారు, వెండి మరియు బ్రాంజ్ మెడల్స్ సాధించారు. వీరిని మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి సార్ ఆ విద్యార్థులను మరియు మాస్టర్ కాశీమల్ల పద్మను అభినందించారు. కరాటే ఆడపిల్లలకు ఆత్మరక్షణ కోసం దోహదపడుతుంది అని ప్రతి ఒక్క అమ్మయిలు నేర్చుకోవాలి అని ఆయన మాట్లాడారు. విద్యార్థులను అభినందించారు.

# ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు

**- రాధికా కాన్సెప్ట్ స్కూల్**







భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ మణుగూరు నవంబర్ 15 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం మణుగూరు.స్థానిక రాజీవ్ గాంధీ నగర్ మణుగూరులో రాధిక కాన్సెప్ట్ స్కూల్లో ఈరోజు జరిగిన బాలల దినోత్సవం ఎంతో ఘనంగా జరిగాయి. విద్యార్థులు కోలాటం వివిధ ఫ్యాన్సీ డ్రెస్ లలో నృత్యాలతో అందరినీ అలరించారు... ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల చైర్మన్ గంగిరెడ్డి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ బాలల దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. బాలల దినోత్సవ ప్రాముఖ్యతను పిల్లలకి వివరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు జయ సింహా రెడ్డి సంపత్ బద్దం శ్రీనివాస్ నూకారపు రమేష్ మరియు ప్రధానోపాధ్యాయులు ఎం నరేష్ మాట్లాడుతూ... పాఠశాల విద్యార్థులు ఆటల పాటలతో డ్యాన్సులతో చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం లో బాలల దినోత్సవం చాలా చక్కగా సెలబ్రేషన్ చేసుకున్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు...

# నేను నడిచేందుకు నా ఫుట్ పాత్ నాకు కావాలి

**- ఫుట్ పాత్ లను క్లియర్ చేయాలి.**
**- డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలి.**
**- అక్రమ నిర్మాణాలకు చేయూతనిస్తున్న అధికారులను సస్పెండ్ చేయాలి.**
**- ఐటీడీఏ పీవో, కలెక్టర్ లు స్పందించాలి.**
**- సామాజిక కార్యకర్త. పూనెం ప్రదీప్ కుమార్ డిమాండ్.**



భద్రాచలం నవంబర్ 15 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణంలో విచ్చలవిడిగా ఫుట్ పాత్, డ్రైనేజీలను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా నిర్మించారని, ప్రజలు నడిచేందుకు వీలుగా నిర్మించిన ఫుట్ పాత్ లను ఆక్రమించడం తీవ్రమైన చర్యగా పరిగణించాలని, నేను నడిచేందుకు మాకోసం ఏర్పరిచిన ఫుట్ పాత్ ను తక్షణమే ఏర్పాటు చేయాలని మానవ హక్కుల పరిరక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పూనెం ప్రదీప్ కుమార్ డిమాండ్ చేశారు. భద్రాచలం పట్టణంలో అవినీతి సామ్రాజ్యం పెట్రేగుతూ విచ్చలవిడిగా అధికార యంత్రాంగాన్ని లోపరుచుకొని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాలిబాటను సైతం ఆక్రమించి అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టడం, దానికి సంబంధిత అధికారులు చేయూతనిచ్చే విధంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని ఆయన విమర్శించారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ప్రజా ప్రతినిధులు కూడా స్పందించకపోవడం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంత చట్టాలను పరిరక్షించాల్సిన అధికారులు ఈ మధ్యకాలంలో విచ్చలవిడిగా తమకున్న రాజకీయ పలుకుబడి, అండదండలతో తాము చెప్పిందే శాసనం అనే విధంగా ప్రవర్తిస్తున్నారని ఆయన మండిపడ్డారు. కంచె చేనును మేసే విధంగా తయారైందన్నారు. ఆదివాసీ సంఘాలు, ఆర్టిఐ కార్యకర్తలు అధికారులకు వినతి పత్రాలు అందించిన చట్ట ఉల్లంఘన చేస్తూ చోద్యం చూస్తున్నారని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంతాలను పర్యవేక్షించి, గిరిజనుల అభివృద్ధి ధ్యేయంగా పనిచేసి, ఏజెన్సీ చట్టాలను కాపాడవలసిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సమంజసం కాదని, భద్రాచలంలో జరుగుతున్న అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాలపై భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి, జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారులు స్పందించి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలా నిర్మిస్తున్న మాకేమి సంబంధం లేదన్నట్లు చోద్యం చూస్తున్న గ్రామపంచాయతీ అధికారులను సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై త్వరలోనే కోర్టులో ఫిర్యాదు చేసి చట్టాలను పరిరక్షించుకునే విధంగా ప్రయత్నిస్తామన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పర్యవేక్షించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**- పార్టీలకతీతంగా అర్హులకు సంక్షేమ పథకాలను అమలు చేసిన గొప్ప నాయకుడు..**
**- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మణుగూరు నవంబర్ 15 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం,సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలో అశోక్ నగర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పేదవాడి ఇల్లు నిర్మాణం " ఇందిరమ్మ ఇండ్ల " నిర్మాణ పనులను పర్యవేక్షించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పినపాక నియోజకవర్గంలో పార్టీలకతీతంగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మరియు ఇతర సంక్షేమ పథకాలను కేటాయించిన గొప్ప మనసున్న నాయకుడు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు,వారు నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా మరియు సాంకేతిక పరంగానే కాకుండా మిగతా అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు సంక్షేమ పథకాల అమలులో ఎటువంటి అవినీతికి తావు లేకుండా పేదవారికి అంద చేస్తున్న నాయకుడు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గాండ్ల సురేష్,బొజ్జా త్రిమూర్తులు,ఎండి యాకూబ్ అలీ,పద్మాల సత్యనారాయణ,దాసరి కృష్ణ, కొల పిన్ని మానస,గద్దల ఆదిలక్ష్మి, దాసరి పార్వతి పాల్గొన్నారు..

# విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి

తిరుమలాయపాలెం నవంబర్ 15 నిజం చెప్పుతం న్యూస్,, విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని తద్వారా సమాజాభివృద్ధి చెందుతుందని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ విశిష్ట అతిథి సరబూ శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పరీక్షల తేదీ రెండు నెలల మాత్రమే ఉండని శ్రద్ధగా చదివి కళాశాలకు ఉత్తీర్ణశాతం పెంచేందుకు విద్యార్థులు శక్తివంచలు లేకుండా చదివి కళాశాలకు పేరు తేవాలని ఆయన పేర్కొన్నారు శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల పిండిప్రోలు నందు ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఆహ్వాన పలుకుతూ ఫ్రెషర్స్ డే నిర్వహించబడినది. కళాశాల ప్రిన్సిపాల్ జి.ఉపేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వక్తలు సూచించారు, విద్యార్థులు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు అత్యంత ఉత్సాహంతో స్వాగతం పలికారు. ఖమ్మం యువజనోత్సవాలల్లో పాల్గొన్న వారికి కళాశాల తరఫునుండి ప్రశంసా పత్రాలను అందజేశారు. కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది సహకారంతో విద్యార్థులు నాదివ్యార్థిని విద్యార్థులకు భోజనం ఏర్పాట్లు నిర్వహించబడినవి. విద్యార్థినీ విద్యార్థుల ఆటపాటలతో ఉత్సవ భరితంగా కార్యక్రమం సజావుగా నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు చావా వెంకటేశ్వరరావు, వీరస్వామి, చంద్రమౌళి, ఎన్ ఎస్ ఎస్ పి ఓ నారాయణరావు కెమిస్ట్రీ అధ్యాపకురాలు లలిత, లైబ్రేరియన్ పద్మావతి, అధ్యాపక అధ్యాపకేతర బృందం చామకూరి ఉపేందర్ గోకినపల్లి వీరభద్రం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# యూత్ కాంగ్రెస్ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి:చీకటి కార్తీక్

**- భద్రాచలంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం**



భద్రాచలం నవంబర్ 15(నిజం చెపుతాం న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:యూత్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు,కార్యకర్త కృషి చేయాలని యువజన కాంగ్రెస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ పిలుపునిచ్చారు. భద్రాచలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా అధ్యక్షులు చికటి కార్తీక్ మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గం, భద్రాచలం టౌన్, దుమ్ముగూడెం, చర్ల మండల పరిధిలోని ఖాళీగా ఉన్న పోస్టులను త్వరలోనే భర్తీ చేయాలని, అలాగే నియోజకవర్గ, మండల యువజన నాయకులకు ఏ సమస్య వచ్చిన తమ ద్రుష్టికి తెస్తే తక్షణమే వాటిని పరిష్కరిస్తామన్నారు. సమస్యల పరిష్కారం కోసం అన్ని వేళలా అందుబాటులో ఉంటానని, కాంగ్రెస్ హయాంలో జరుగుతున్న అభివృద్ధిని అందరికీ వివరించాలని చెప్పారు. అలాగే ప్రభుత్వం అందించే వివిధ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువచేయాలన్నారు. ఐక్యతతో సమష్టిగా కలిసి పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. రానున్న రోజుల్లో జరగబోయే జిల్లా ఎక్స్టెండెడ్ మీటింగ్ ను విజయవంతం చేయాలని, యూత్ కాంగ్రెస్ బలోపేతానికి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీలు కసనబోయిన రామ్మూర్తి, గులాం మతిన్, పల్లి ప్రణయ్, భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులు ఎడారి ప్రదీప్, ఉపాధ్యక్షులు గాడి విజయ్, పెద్ది రెడ్డి, సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ చింతిరాల అరుణ్, పుదరి మౌనేష్ మండల అధ్యక్షులు వెంకట్, జితేంద్ర, సిద్ది ప్రవీణ్, వాంకుడోత్ శ్రీకాంత్, ఉపాధ్యక్షులు అనిల్, వెంసాయి, మణికంఠ, లావణ్య, కల్లూరి సంపత్ రేవంత్,రాజేష్, అశోక్, సదా శివ, భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# టీ ఏస్ యూ టి ఎఫ్ సిర్గాపూర్ మండలం కమిటీ ఎన్నిక 12వ మహాసభ ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది





సంగా రెడ్డి నారాయణ ఖేడ్ నవంబర్ 15 (నిజం చెపుతాం) ఇందులో భాగంగా కేజీబీవీ రెసిడెన్షియల్ ప్రాథమిక పాఠశాల మరియు ఉన్నత పాఠశాల మరియు ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు అందరూ హాజరు కావడం జరిగింది.. ఈ సమావేశంలో సిర్గాపూర్ మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.. .అధ్యక్షులు.. శివకుమార్ఉ పాధ్యక్షులు... భాస్కర్
ప్రధాన కార్యదర్శి... రవికుమార్ ఉపాధ్యక్షురాలు.. సునీత కోశాధికారి.. ప్రవీణ్ %ఖీషట% కన్వీనర్... పండరి ఆడిటర్.. రంగలాల్ మహిళా ఫోరం.. జగదేవి లను ఎన్నుకోవడం జరిగింది.. ఈ సమావేశానికి టి ఏస్ యూ టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జ్ఞానమంజరి మేడం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అశోక్ సార్ ఉపాధ్యక్షులు కాశీనాథ్ సార్ కార్యదర్శులు నరేష్ సార్ హరి సింగ్ సర్ లు పాల్గొనడం జరిగింది

# గో రక్షణ ప్రతి హిందువు కర్తవ్యం బీజేపీ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జీ వైఎస్ఆర్





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 15 నిజం చెబుతాంసనాతన హిందూ ధర్మంలో సకల దేవతలకు నెలవు గోమాత అంతటి పవిత్ర గోవును అక్రమంగా వాదించేందుకు అనునిత్యం వందల సంఖ్యలో వాహనాలలో తరలింపుపై నిఘా పెట్టి అరికట్టాల్సిన రాజ్య వ్యవస్థల అలసత్వం వల్ల పేట్రేగిపోతున్న ముఠాలను అనునిత్యం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అడ్డుకుంటున్న గో రక్షణ దళాలకు అండగా ప్రతి హిందువు జాగృతమవ్వాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్న ఏనుగు సుదర్శన్ రెడ్డి శనివారం ఘట్కేసర్ టోల్ గేట్ వద్ద లారీలలో అక్రమంగా తరలిస్తున్న గోవులను గోరక్ష సేవకులతో కలిసి అడ్డుకొని పోలీసులకు సమాచారం అందించి వాటిని గోశాలలకు తరలించడం జరిగింది

# ఉప్పల్ మినీ శిల్పారామంలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 15 నిజం చెపుతాం ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం కూచిపూడి నృత్యాలయా గురువు సత్యవతి శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. మహా గణపతిమ్, కృష్ణ శబ్దం, కొలువైతివా , దశావతరాలు, అదిగో అల్లదిగో, శివాష్టకం, జతిస్వరం, శివస్తుతి, ముద్దుగారే యశోద, జగదానంద కారక అంశాలను రిషిక, లహరిక, వల్లి, అనన్య, సమన్విత, వైష్ణవి, ఆశ్రిత, హారిక మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.




# ఉప్పల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి

**- అభివృద్ధి పనులను పరిశీలించిన ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 15 నిజం చెబుతాం ఉప్పల్ నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్టుగా నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు ఉప్పల్ డివిజన్ న్యూ విజయపురి కాలనీ లో రూ.కోటి 83 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం పరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు ఇదే కాకుండా ఇటీవల కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం న్యూ విజయపురి కాలనీలో డ్రైనేజీ నిర్మాణం, కొత్త మంచినీటి పైపు లైన్లు ఏర్పాటు పనులు సైతం ప్రారంభం అయ్యాయి ఈ పనులను పరమేశ్వర్ రెడ్డి పరిశీలించి ఉప్పల్ నియోజకవర్గంలోని
అన్ని కాలనీలలో సీసీ రోడ్లు, డ్రైనేజీలను, మంచి నీటి పైపు లైన్ల నిర్మాణాలను చేస్తున్నట్టుగా చెప్పారు ఈ కార్యక్రమంలో తెల్కల మోహన్ రెడ్డి,న్యూ విజయ్ పూరి కాలనీ అధ్యక్షులు లేల్లాల వెంకటేష్,పబ్బు నర్సింహా, లింగంపల్లి రామకృష్ణ,సల్ల ప్రభాకర్ రెడ్డి,పి వి పాపయ్య, పెద్దోళ్ల నాగి రెడ్డి, రాసా శంకరయ్య, శియావన్నరాయణ, పూస సత్తయ్య, భాస్కర్, దానయ్య, కురమా నర్సింహా, సి ఎహెచ్ వెంకటేశ్వర్ రావు,అలుగుల అనీల్ కుమార్,కాటేపల్లి విజయ్ కుమార్,ఈగ రాజేష్, కుశంగళ సతీష్,కాసోజు సతీష్,సి ఎహెచ్ పద్మ సుమిత్ర సావిత్రి అండాలు తదితరులు పాల్గొన్నారు.

# జవాబుదారీ తనాన్ని పెంచేలా చేయడమే సమాచార హక్కు చట్టం ఉద్దేశం.



**- సమాచార హక్కు చట్టం స్టేట్ చీఫ్ కమిషనర్ జీ. చంద్రశేఖర్ రెడ్డి.**
**- ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం సమాచార హక్కు చట్టం. రాష్ట్రసమాచార కమిషనర్ - 1 పీవీ శ్రీనివాసరావు.**
**- -సమాచార హక్కు చట్టం పై పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకోవాలి.**
**- రాష్ట్ర సమాచార కమిషనర్ - 2 మౌసినా ఫర్వీన్.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 15 ( నిజం చెపుతాం)ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసాన్ని కల్పించి, పారదర్శక పాలన అందించేలా, జవాబుదారీ తనాన్ని పెంచల చేయడమే సమాచార హక్కు చట్టం ముఖ్య ఉద్దేశమని స్టేట్ చీఫ్ సమాచార కమిషనర్ జీ. చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నారాయణ పేట జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టం-2005పై పిఐఓ లు, ఏపీఐఓ లకు నిర్వహించిన అవగాహన సదస్సుకు రాష్ట్ర సమాచార కమిషనర్లు చంద్రశేఖర్ రెడ్డి, పీవీ శ్రీనివాసరావు, మోసినా ఫర్వీన్ హాజరయ్యారు. జిల్లా కలెక్టరేట్ కు చేరుకున్న సమాచార కమిషనర్లకు అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ లతో కలిసి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పూల మొక్కలను బహుకరించి స్వాగతం పలికారు. అనంతరం వారు పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా అవగాహన సదస్సులో సమాచార కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూతాను నారాయణ పేట లో డీపీఏపీ గా 25 సంవత్సరాల క్రితం పని చేశానని, అప్పట్లో ఇక్కడ ఆముదాలు, కుసుమలు పండించే వారని గుర్తు చేశారు. ఇక్కడికి రావడం సంతోషంగా ఉందని చెప్పారు. సమాజంలో అనేక వ్యక్తుల ఆలోచనల నుంచి పుట్టిందే ఈ సమాచార హక్కు చట్టం అని తెలిపారు. నారాయణ పేట జిల్లాలో చాలా తక్కువ పెండింగ్ కేసులు ఉన్నాయని, వాటిని పరిష్కరిస్తే పూర్తిగా సమస్య తీరుతుందని ఆయన తెలిపారు. పి ఐ ఓ లు, ఏపీఐవోలు సమాచార హక్కు చట్టం అంటే తప్పించుకునే ధోరణిని వదిలేసి, ఈ చట్టాన్ని అర్థం చేసుకొని నిర్దిష్టంగా అమలు చేసి దేశంలోనే ఆర్టీఐ దరఖాస్తుల పరిష్కారంలో రాష్ట్రాన్ని, రాష్ట్రంలో నారాయణ పేట జిల్లాను నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టేలా చేయాలని సూచించారు. పి ఐ ఓ స్థాయిలో దరఖాస్తులను పరిష్కరిస్తే పై స్థాయికి వచ్చే అవకాశం ఉండదని, తద్వారా పెండింగ్ దరఖాస్తులు ఉండే అవకాశం కూడా ఉండదని చెప్పారు. వెనుక బడిన జిల్లా లో చట్టంపై అవగాహన ఉందని, అందుకే తాము అవగాహన కల్పించేందుకు వచ్చామన్నారు. జిల్లా ప్రజలకు సమాచార హక్కు చట్టం ద్వారా సత్వర పరిష్కారం చేయాలని వచ్చాం అన్నారు. ఆర్టీఐ లో రెండు రకాలు అడిగితే ఇచ్చే సమాచారంఅనంతరం కమిషనర్లను శాలువ, మెమొంటోలతో కలెక్టర్, అదనపు కలెక్టర్లు సత్కరించారు. సమావేశ అనంతరం పెండింగ్ లో ఉన్న ఆర్టీఐ దరఖాస్తులపై విచారణ నిర్వహించారు. సంబంధిత పీఐవో అధికారులు, దరఖాస్తుదారుల నుండి వివరాలు స్వీకరించి తగిన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, ఆర్డీఓ రామచంద్రనాయక్, డీఎస్పీ మహేష్, డిప్యూటీ కలెక్టర్లు శ్రీరామ్ ప్రణీత్, ఫణి కుమార్, అన్ని ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు, పిఐఓ లు, అప్పీలెట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# 100% ఉత్తీర్ణత సాధించాలి జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవింద్ రాజ్





నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 15 ( నిజం చెపుతాం)జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ ను జిల్లా విద్యాశాఖ అధికారి గోవింద్ రాజ్ ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది విద్యార్థుల హాజరు శాతము ఎఫ్ ఆర్ ఎస్ గురించి పదో తరగతి విద్యార్థులకు వివిధ సబ్జెక్టులకు సంబంధించినటువంటి సిలబస్ ని అడిగి తెలుసుకోవడం జరిగింది పాఠశాల మధ్యాహ్న భోజనము పరిశీలించడం జరిగింది పదో తరగతి సమ్మేటివ్ అసెస్మెంట్ జాబ్ పత్రాలను పరిశీలించి పలు సూచనలను తెలియజేశారు పదో తరగతిలో ప్రతి విద్యార్థి స్లిప్ టెస్ట్ రాయవలెను స్పెషల్ క్లాసులు అన్ని పాఠశాలల్లో ఉదయము ఎనిమిది గంటలకు ప్రత్యేక తరగతుల నిర్వహణ మరియు సాయంత్రము స్పెషల్ టేస్ట్ నిర్వహించాలి ఉపాధ్యాయులు వెంటనే స్పెషల్ టెస్టును మూల్యాంకనం చేసి విద్యార్థులకు వాటిలోని తప్పులను తెలియచేయాలి అని తెలియజేశారు మరియు ప్రాథమిక పాఠశాల జాజాపూర్ గ్రంథాలయమును పరిశీలించడం జరిగింది ఈ కార్యక్రమంలో డిసిఇబి సెక్రెటరీ శ్రీ రాజేంద్రకుమార్ మధ్యాహ్న భోజన పథకం ఇంచార్జ్ అధికారి యాదవ్ శెట్టి మరియు మధుసూదన్ రావు హెచ్ భాను ప్రకాష్ నిర్మల లక్ష్మణ్ శిరీష ప్రతాప్ మంగళ రఘురాం రెడ్డి పాల్గొన్నారు

# పీర్జాదిగూడ ప్రగతికి నమూనా..!



**- పరిశోధన విద్యార్థులతో జరిగిన ముఖాముఖిలో మాజీ మేయర్ జక్కవెంకట్ రెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 15 నిజం చెబుతాంతెలంగాణ రాష్ట్రంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతికి నమూనా అని మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం భౌగోళిక శాస్త్ర విభాగం, ఐసీఎస్ఎస్ఆర్ సౌజన్యంతో దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన సుమారు 30 మంది (దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన) పరిశోధన విద్యార్థులు, వివిధ యూనివర్సిటీల అధ్యాపకులు, ఉద్యోగులు శనివారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరిగిన అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం పరిశోధన విద్యార్థులతో జరిగిన "స్టూడెంట్స్ విత్ మేయర్" ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను సమగ్రంగా వివరించారు. ముఖ్యంగా పార్కులు, తడి, పొడి చెత్త సేకరణ, ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పార్కు, వైకుంఠధామం, కోవిడ్ సెంటర్ నిర్వహణ, వార్డు ఆఫీసర్స్ వ్యవస్థ, సెట్విన్ బ్రాంచ్ ఏర్పాటు, విద్యావాలంటీర్ల నియామకంతో పాటు ప్రజల భాగస్వామ్యం తో చేపట్టిన అనేక అభివృద్ధి పనులు, వాటి వలన ప్రజలకు కలుగుతున్న మేలును మాజీ మేయర్ దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాలకు చెందిన పరిశోధన విద్యార్థులకు వివరించడంతో పాటు విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు మాజీ మేయర్ సమాధానాలు చెప్పారు. ప్రజలకు సేవ చేయాలనే తమ సంకల్పం ఉంటే ప్రభుత్వ సహకారంతో అనేక అభివృద్ధి పనులు చేయొచ్చన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, పురపాలక శాఖ మాజీ మంత్రి కేటీఆర్ రాష్ట్రంలోని స్థానిక సంస్థలకు ప్రత్యేక నిధులు ఇచ్చి అభివృద్ధి పనులను ప్రోత్సహించడం జరిగిందన్నారు. ఈ క్రమంలోనే పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి వైకుంఠదామంను వీక్షించి, అందులో ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పరిశోధన విద్యార్థుల ఫీల్డ్ విజిట్, ట్రైనింగ్ కో-ఆర్డినేటర్ ఉషా, డా. సుదర్శన్, వివిధ రాష్టాలకు/విశ్వవిద్యాలయాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.



# పీర్జాదిగూడ హై స్కూల్‌లో పర్యవేక్షణ





**- బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు గోగుల సరిత తో కలిసి సందర్శించిన తుంగతుర్తి రవి.**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 15 నిజం చెబుతా%శీ%పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పీర్జాదిగూడ హై స్కూల్‌ను తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు గోగుల సరిత తో కలిసి పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా స్కూల్‌లోని మౌలిక సదుపాయాలు, తరగతి గదుల శుభ్రత, తాగునీటి సదుపాయం వంటి అంశాలను పరిశీలించారు. అలాగే విద్యార్థులకు అందించబడుతున్న మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిశుభ్రత, మెనూ అమలు, వంటశాల పరిస్థితులపై సమగ్రంగా విచారణ చేసి సంబంధిత సిబ్బందితో మాట్లాడారు.పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలు, అవసరాలు, విద్యాభ్యాసానికి సంబంధించిన అంశాలు గురించి విద్యార్థుల నుండి నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన సూచనలు అందించారు. స్కూల్‌లో అందుబాటులో ఉన్న సౌకర్యాలను మెరుగుపరచడం, పిల్లలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడం పట్ల ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచనలు చేసిన కమిషన్ సభ్యురాలు సరిత ఈ కార్యక్రమం లో ఎంఈఓ శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు అంజమ్మ,స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బామ్నిలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

లోకేశ్వరం,నవంబర్ 15 (నిజం చెపుతాం) లోకేశ్వరం మండలంలోని బామ్ని కే గ్రామంలో శనివారం వీడీసీ ఆధ్వర్యంలో వరి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఈ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విడీసీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.



# బీర్సా ముండా 150 జయంతి వేడుకలు

ఇచ్చోడ నవంబర్ 15,(నిజం చెపుతాం):ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం కరత్వాడ గ్రామపంచాయతీ ఆవరణలో ఆదివాసీల, గిరిజనుల హక్కుల కోసం అత్యంత పిన్న వయసులోనే తన జీవితాన్ని అర్పించి బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా వీరోచిత స్వాతంత్ర్య ఉద్యమంకు అంకురార్పణ చేసిన బిర్సా ముండా జయంతి సందర్భంగా వారు సాగించిన పోరాట మార్గాన్ని మననం చేసుకుంటూ%శా% వారి గౌరవార్థం నిర్వహించుకుంటున్న జన జాతీయ గౌరవ దివస్ సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో ఎంపీఓ రాజ్ కుమార్ పంచాయతీ కార్యదర్శి సమ్రిన్ సుల్తానా రాజ్ గోండ్ సేవా సమితి బోథ్ డివిజన్ అధ్యక్షులు దుర్వ విశ్వేశ్వర్ రావు బంక గంగయ్య మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# ఘనంగా బిర్సా ముండా జయంతి

ఇచ్చోడ నవంబర్ 15,ఆ(నిజం చెపుతాం): మండల కేంద్రంలోని శనివారం తుడుందెబ్బ డివిజన్ అధ్యక్షుడు అత్త మహేందర్ మాట్లాడుతూ ఆదివాసీ హక్కుల కోసం బ్రిటిష్ వారికీ వ్యతిరేకంగా పోరాడిన ఆదివాసీ క్రాంతి వీరుడు బాగ్వన్ బిర్సా ముండా అని అన్నారు.ఆయన150వ జయంతి సందర్బంగా ఇచోడ మండల మండల కేంద్రం లోని భీర్స ముండా చౌక్ వద్ద ఆదివాసీ నాయకులు ఘనంగా జయంతి నిర్వహించారు.ఈ కార్యక్రమం లో కొడప నగేష్ తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి ,ఆత్రం మహేందర్ తుడుం దెబ్బ డివిజన్ వర్కింగ్ ప్రసిడెంట్ ,సంగెపు రమేష్ నాయకపోడు నాయకులు, గేడం మధుకర్ ,ప్రధాన పురోహిత మండల అధ్యక్షులు,కాత్లీ విట్టల్, బిరుదు గోండ్ తోటి నాయకులు, సీడ మురళి కృష్ణ,తుడుం దెబ్బ మండల నాయకులు,మాడవి బీమ్ రావు,పటేల్ మెడిగూడ,చాహకటి పవన్, తుడుం దెబ్బ యువ నాయకులు, ఆదివాసీ ఉద్యోగుస్తులు ఆయా గ్రామాల పటేల్ దేవరీ సమస్త ఆదివాసీ సమాజ పెద్దలు బీర్స ముండా ఆదివాసీ సమాజ సంస్కృతులతో పూజ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు.



# విద్యార్థులకు ఆరోగ్య శిక్షణ సదస్సు

ఇచ్చోడ నవంబర్ 15,ఆ(నిజం చెపుతాం) : ఆరోగ్యం అనగా వ్యాధి రహితంగా ఉండటమే ముఖ్యం కాదు ఆరోగ్యం అనగా భౌతికంగా మానసికంగా సామాజికంగా ఎటువంటి అంగ వైకల్యం లేకుండా పూర్తిస్థాయిలో ఆరోగ్యంగా ఉన్ననాడే మనం ఆరోగ్యంగా ఉన్నామని భావించవచ్చని సామాజిక ఆరోగ్య అధికారి బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఇచ్చోడ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో (బహు లార్డ్ ) మల్టీపర్పస్ ఆరోగ్య శిక్షణ విద్యార్థినులకు కుటుంబ సంక్షేమ కార్యక్రమం పై అవగాహన కల్పించారు ఇందులో కుటుంబ నియంత్రణ కార్యక్రమం పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు కుటుంబ నియంత్రణ అనేది కేవలం వైద్య ఆరోగ్యశాఖ వారి యొక్క బాధ్యత కాదు కుటుంబ నియంత్రణ అనేది సమాజంలోని ప్రజలందరికీ మరియు అన్ని శాఖలది అని అందరూ సహకరించిన నాడే దేశంలో కుటుంబ సంక్షేమము పరిడవిల్లుతుందని ఆయన తెలిపారు సమాజంలో నిరక్షరాస్యత అవగాహన లేమి పేదరికం మత విశ్వాసాలు మరియు మూఢనమ్మకాలు ఇవే కాకుండా మగ పిల్లవాని మీద మమకారం వల్ల ప్రపంచంలో భారత దేశ జనాభా మొదటి స్థాయికి చేరి ఒక వంద 46 కోట్ల 85 లక్షలు గా చేరిందని ఆయన తెలిపారు తాత్కాలిక పద్ధతులపై ఎక్కువగా ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన తెలియజేశారు ముఖ్యంగా సంతానానికి సంతానానికి కనీసం మూడు సంవత్సరాల ఎడమ ఉండే విధంగా ప్రజల ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని ఆయన తెలియజేశారు ముఖ్యంగా మాల ఎన్ మాలాడి ఛాయా మాత్రలు, అంతర ఈజీ పిల్ గురించే కాకుండా శాశ్వత పద్ధతులైనటువంటి టువిస్టోమీ , వశిష్టమి లపై ఆహ్వాన కల్పించారు. అంతేకాకుండా పిల్లలందరికీ ఆఫీసర్ భాస్కర్ గారు కంటి పరీక్షలు నిర్వహించారు అన్నది కాలంలోనే దృష్టిలోపం ఉన్నవారికి ఉచితంగా కంటి అద్దాలు ప్రభుత్వం తరఫున అందజేయనున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ ఓ మేడం అలాగే సిబ్బంది పాల్గొన్నారు.



# రైతులు అధిక దిగుబడిని ఇచ్చే పత్తి విత్తనాలను ఎంచుకోవాలి నూజివీడు వారి విజేత సీడ్స్

అధిక వర్షాలతో రైతులకు అధిక దిగుబడినిచ్చి మేలైన పత్తి వంగడం నూజివీడు సీడ్స్ వారి విజేత పత్తి వంగడం అని సీనియర్ ఆర్యం శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం గుడిహత్నూర్ మండల కేంద్రంలోని దోషం గ్రామంలో రైతు సుభాష్ ముండే నూజివీడు సుబేజి కిషన్ వ్యవసాయ క్షేత్రంలో నూజివీడు సీడ్స్ కంపెనీ ప్రతినిధులు విజిత అనే రకం పత్తిపై రైతులతో కలిసి క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల నుండి వచ్చిన రైతులు విజేతరకం పత్తి పంటను వీక్షించారు.అనంతరం కంపెనీ ఆర్ యం శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ నూజివీడు పత్తి విజేత అన్ని రకాల వాతావరణ పరిస్థితులను తట్టుకొని తక్కువ పంట ఉండడంతో గులాబీ రంగు పురుగు ఉధృతి నుండి తప్పించుకొని తొందరగా పత్తి కోతకు వచ్చి రెండో పంటకు అనుకూలంగా ఉంటుందన్నారు.అదేవిధంగా అధిక దిగుబడి కూడా ఇస్తుంది అని తెలియజేశారు. వేసంగి పంటలు అధిక దిగుబడినిచ్చే నూజివీడు వారి విజేత సీడ్స్ వాడి అధిక దిగుబడి తీయాలని తెలియజేశారు. ఇందులో టి హెచ్ ఓ జై కుమార్ ఎంఓ మహేందర్ ఎండిఓ మహేందర్ పిడి కరీం రైతులు పాల్గొన్నారు.



# సోనాల లో ఘనంగా భగవాన్ బిర్స ముండా జయంతి వేడుకలు

**- ఆదివాసీ పోరాటల ముద్దు బిడ్డ**

నేరడిగొండ నవంబర్ 15(నిజం న్యూస్, రిపోర్టర్) స్వాతంత్ర సమరయోధుడు భగవాన్ బిర్స ముండా గారి జయంతి సందర్బంగా ఈరోజు సోనాల మండల కేంద్రం లొ వారి చిత్ర పటానికి కీ పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఇ సందర్బంగా ఆదివాసీ నాయకులు ఇశ్రు పటేల్ మాట్లాడుతు ఆదివాసీ హక్కులకోసం, తమ సంస్కృతి కోసం దేశ స్వతంత్రం కోసం బ్రిటిష్ వారితో పోరాటం చేసిన,ఆదివాసీ ముండా జాతి బిడ్డ బిర్స ముండా అని ఆయన సేవలు ఎనలేనివాని తెలిపారు. ఇట్టి కార్యక్రమం లొ నాయకులు జైతు పటేల్, దేవరావ్, గాజుల పోతన్న, సాగర్, అమృత రావ్, సంగపాల్, శ్రీను, బత్తుల రమేష్ పాల్గొన్నారు.



# బాల్యవివాహాలు చేస్తే చట్టం ఊరుకోదు

– చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ ఎర్రోళ్ల సతీష్ నేరడిగొండ నవంబర్ 15 (నిజం న్యూస్, రిపోర్టర్): బోథ్ మండల కేంద్రం లోని సోషల్ వెల్ఫేర్ పాఠశాల కే జి బి వి పాఠశాల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా మిషన్ శక్తి ఆధ్వర్యంలో పిల్లలకి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు బాల్యవివాహాల వలన కలిగే అనర్థాల పై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. అదేవిధముగా బాల్య వివాహాలకు వ్యతిరేకంగా 7 8 9 10 తరగతి పిల్లలతో కిషోరీ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లోని బాలికలందరికి , వారి తల్లిదండ్రులకు బాల్య వివాహాలపై చైల్డ్ హెల్ప్ లైన్ పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ ఎర్రోళ్ల సతీష్ మాట్లాడుతూ బాల్య వివాల వల్ల జరిగే అనర్థాలను వివరించి పిల్లలకి ఏ విధమైన సహాయం కావాలన్నా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ను సంప్రదించాలని తెలిపారు. బాల్య వివాహాలకు సంబంధించి సమాచారాన్ని 1098 నెంబర్ కి తెలియజేయాలని తెలియజేసిన వారి వివరాలను చాలా గోప్యంగా ఉంచబడతాయని వారు ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డి హెచ్ ఈ డబ్లూ ఆర్థిక అక్షరాస్యత నిపుణుడు నిఖిలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ బేటి బచావో బేటి పడావో లో భాగంగా ఆడపిల్లల సంరక్షణ గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




# రైతంగానికి మద్దతు ధర కల్పించేందుకే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 15 (నిజం చెపుతాం) రైతులకు మద్దతు కల్పించేందుకు ప్రభుత్వం ద్వారా వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరుగుతుందని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు.శనివారం బైంసా మండలంలోని బిజ్జుర్, కోతుల్గాం, వానల్ పాడ్, పెండ్పెల్లి, తిమ్మాపూర్, గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సందర్భంగా అయన మాట్లాడారు.రైతులకు ఇబ్బందులు కలుగకుండా కొనుగోళ్ళను వెనువెంటనే చేపట్టాలని నిర్వాహకులను ఆదేశించారు.రైతులకు రవాణా పరంగా ఇబ్బందులు కలగకూడదన్న ఉద్దేశంతో నియోజకవర్గం లో దాదాపు వంద కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులు తమ పంటను దళారులకు అమ్మవద్దన్నారు. మహిళ సంఘాల సభ్యులు ఆర్థిక అభివృద్ధి సాధించాలన్న లక్ష్యం తో కేంద్రాల నిర్వహణ బాధ్యత మహిళ సంఘ సభ్యులకు అప్పజేప్పడం జరిగిందని అన్నారు. కొనుగోలు కేంద్రాల ప్రారంభం సందర్భంగా మొదట పంటను అమ్ముతున్న రైతును ఎమ్మెల్యే సన్మానించారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేను ఆయా గ్రామాల ప్రజలు స్వాగతించి శాలువాతో సత్కరించారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందరావు పటేల్, తహసీల్దార్ ప్రవీణ్, ఎంపీడీవో నీరజ్, ఎంపీవో జాదవ్ ప్రదీప్, సీనియర్ నాయకులు సోలంకి భీమ్రావు, బైంసా మండల బిజెపి అధ్యక్షురాలు సిరం సుష్మ రెడ్డి, వైస్ ఎం పి పి గంగాధర్,ఆయా గ్రామాల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.



# శివుని పల్లకి ఊరేగింపు లో పాల్గొన్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్.

నేరడిగొండ నవంబర్ 15(నిజం న్యూస్, ప్రతినిధి ): నేడు బోథ్ మండల కేంద్రంలో మార్కండేయ ఆలయంలో నిర్వహించిన అఖండ జ్యోతి శివుని పల్లకి ఊరేగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి స్వామి వారి ఊరేగింపు పల్లకి మోసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.వారి వెంట బోథ్ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు బొడ్డు గంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ లు కురుమే మహేందర్,షేక్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, సీనియర్ నాయకులుమెరుగు భోజన్న,బరే నాగేందర్,మౌలానా, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టరేట్ లో శనివారం బిర్సా ముండా జయంతి వేడుకలు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 15(నిజం చెపుతాంనిర్మల్ కలెక్టరేట్ లో శనివారం బిర్సా ముండా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలలో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ పాల్గొని, బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఆదివాసుల హక్కులు, ఆత్మగౌరవం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి బిర్సా ముండా అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ బిర్సా ముండా ఆశయ సాధనకు కృషి చేయాలని చెప్పారు. ఆదివాసుల హక్కుల నిరంతరం కోసం ఎన్నో ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. బిర్సా ముండా వంటి మహనీయుల జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయం అని తెలిపారు. ఈ జయంతి వేడుకలలో సిపిఓ జీవరత్నం, బిసి, మైనారిటీ సంక్షేమ అధికారులు శ్రీనివాస్, మోహన్ సింగ్, గిరిజన సంక్షేమ కార్యాలయ అధికారులు శివాజీ, పలువురు కుల సంఘాల నాయకులు , ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## సమత డిగ్రీ కళాశాల లో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

తొర్రూరు నవంబర్ 15(నిజం చెప్పుతాం) మండల కేంద్రంలో ని సమత డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకల్ని ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమం లో కలశాల డైరెక్టర్ పూర్వపు లయన్స్ క్లబ్ గవర్నర్ ,డాక్టర్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ 30 సంవత్సరాలు గా తొర్రుర్ చుట్టు ప్రక్కల ఉన్న నాలుగు మండలాలకి ఎంతో మంది విద్యార్థులు ,క్రమశిక్షణ తో చదువుకొని వివిధ ప్రభుత్వ ఉద్యోగులుగా స్థిరపడ్డం మాకు చాలా ఆనందంగా ఉంది మీరు కూడా వారిని ఆదర్శంగా తీసుకొని ,చక్కగా చుదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు కోరారు,అనంతరం కళాశాల చైర్మన్ డాక్టర్.యాదగిరి రెడ్డి మాట్లాడుతూ ఫైనల్ ఇయర్ విద్యార్థులు జూనియర్ లకు వెల్కమ్ చెవుతున్నా ఈ శుభవేళ మీరందరూ పట్టుదలతో ,ఒక లక్ష్యం ని పెట్టుకొని ఆ లక్ష్య సాధనలో మీరు ముందుకెళ్లండి అని తెలిపారు ,అనంతరం కళాశాల కరెస్పాండెంట్ మాట్లాడుతూ ఈ చుట్టు పక్కల పరిసర ప్రాంతాల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్న మా కళాశాల 30 సంవత్సరాలు గా ఎంతో కష్ట నష్టాలకు ఓర్చుకొని తొర్రుర్ పరిసర ప్రాంతాల్లో విలువలు,నాణ్యమైన విద్యను అందించడమే మా కలశాల యొక్క ప్రత్యేకత మీరు కూడా మంచిగా సదువుకొని యూనివర్సిటీ స్థాయి లో డిస్టింక్షన్ లు సాదించాలి అని కోరారు,అనంతరం ప్రిన్సిపాల్



వి.వెంకన్న మాట్లాడుతూ సమత డిగ్రీ ,కళాశాల విద్యార్థిని విద్యార్థులు ,రాబోయే రోజుల్లో పరీక్షలు ఉన్నందున మీరు ఎక్కువ శాతం రిసల్ట్ వచ్చేలా చదవండి,అని తెలిపారు,ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వి.వెంకన్న ,డైరెక్టర్ లు రాజేందర్ రెడ్డి,రామిరెడ్డి,ఛైర్మన్ యాదగిరి రెడ్డి,కరెస్పాండెంట్ కోట.రఘునాథ రెడ్డి,జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జె. రవీందర్ ,అధ్యాపక బృందం,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు, అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలతో ,ఆట పాట లతో కళాశాల ఆవరణ మొత్తం సందడి చేశారు.

## రాజమండ్రి ఎంపీ పురందేశ్వరికి మోడరన్ ఫౌండేషన్ ప్రజా బంధు పురస్కారం

తూర్పుగోదావరి జిల్లా (రాజమండ్రి) చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో..నవంబర్ 15..నిజం చెపుతాం న్యూస్ రాజమండ్రి ఎంపీ,బిజెపి అగ్రనాయకురాలు దగ్గుపాటి పురందేశ్వరికి రామచంద్రపురం మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు శనివారం మోడరన్ ఫౌండేషన్ తరపున అనకాపల్లి బిజెపి ఇంచార్జ్ కర్రి చిట్టిబాబు సమక్షంలో ప్రజాబంధు పురస్కారాన్ని అందజేసారు. ఈ సందర్భంగా జి.వి రావు మాట్లాడుతూ... మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్.టి.రామారావు కుమార్తెగా జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో తన వాణి వినిపించిన ఎంపీ పురందేశ్వరి తెలుగు వారందరికీ గర్వకారణం అన్నారు. మోడరన్ ఫౌండేషన్ తరపున ఎంపీ పురందేశ్వరికి పురస్కారం అందజేయడం ఆనందంగా ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా జి. వి. రావుతో ఎన్టీఆర్ ట్రస్టుకు గల అనుబంధాన్ని ఎంపీ పురందేశ్వరి గుర్తుతెచ్చుకున్నారు. అనంతరం ఎంపీ పురందేశ్వరి మాట్లాడుతూ....గ్రామీణ ప్రాంతాలలో విద్యావ్యాప్తికి విశేషమైన కృషి చేస్తున్న మోడరన్ విద్యాసంస్థల అధినేత జి.వి. రావు పలువురికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు . విద్యారంగంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో జి.వి రావు మోడరన్ ఫౌండేషన్ తరపున పాల్గొనడం అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా మోడరన్



ఫౌండేషన్ తరపున త్వరలో ప్రారంభించనున్న యూనివర్సల్ సింగిల్ ఫ్యామిలీ హ్యూమానిటీ క్లబ్ వివరాలను జి.వి.రావు ఎంపీ పురందేశ్వరికి వివరించారు. హ్యూమానిటీ క్లబ్ కు సంబంధించి ప్రతి విషయాన్ని ఎంపీ పురందేశ్వరి ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. మంచి సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని జి. వి.రావును ఎంపీ పురందేశ్వరి ఈ సందర్భంగా అభినందించారు.అలాగే గత నాలుగున్నర దశాబ్దాలుగా ప్రత్యేకించి బాలిక విద్యా వ్యాప్తికి మోడరన్ విద్యాసంస్థలు చేస్తున్న కృషి హర్షణీయమని ఎంపీ పురందేశ్వరి పేర్కొన్నారు.

## జాతి సమైక్యత లక్ష్యంగా నేడు ఉభయ తెలుగు రాష్ట్రాల శెట్టిబలిజల వన సమారాధన-మంత్రి సుభాష్



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (అమలాపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో..నవంబర్ 15 నిజం చెపుతాం న్యూస్...

శెట్టి బలిజ జాతి సమైక్యత నినాదంతో అమలాపురంలో కొంకాపల్లి సత్తెమ్మ తల్లి గుడి వద్ద ఆదివారంన జరిగే శెట్టిబలిజల 4వ కార్తీక వన సమారాధన ఆత్మీయ సమ్మేళనంను విజయవంతం చేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. ఆత్మీయ సమ్మేళనానికి సంబంధించిన ఏర్పాట్లను మంత్రి సుభాష్, ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ రావు, సంఘ పెద్దలు వాసంశెట్టి సత్యం, ఇతర సంఘ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం జరిగిన మీడియా ప్రతినిధుల సమావేశంలో సంఘ నాయకులతో కలిసి మంత్రి సుభాష్ మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి శుభాష్ మాట్లాడుతూ స్వల్ప వ్యవధిలో ఈ వన సమారాధన నిర్వహిస్తున్నామని, ఇదే మా ఆహ్వానంగా భావించి ఉభయ తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన శెట్టి బలిజ నాయకులు, సంఘీయులు ఆత్మీయ సమ్మేళనంకు హాజరుకావాలని కోరారు. ఏడాదికి ఒకసారి నిర్వహించుకునే ఈ ఆత్మీయ సమ్మేళనానికి శెట్టిబలిజలు కుటుంబ సపరివార సమేతంగా హాజరుకావాలని పిలుపునిచ్చారు. 2022 సంవత్సరంలో నిర్వహించిన వన సమారాధనకు 50 వేల మంది పైగా హాజరుకాగా, 2023 సంవత్సరంలో సుమారు లక్ష కు పైగా, 2024 లో లక్షా 50 వేలకు పైగా హాజరయ్యారన్నారు. ఈ ఏడాది సుమారుగా 2 లక్షలు మంది హాజరు అవుతారని అంచనా వేస్తున్నామన్నారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా నిర్వహించుకునే ఈ కార్యక్రమానికి జాతి సంఘీయులు హాజరై విజయవంతం చేయాలన్నారు. ఆత్మీయ కలయికకు తెలుగు రెండు రాష్ట్రాల నుంచి సుమారు 300 బస్సులు, పెద్ద ఎత్తున కార్లలో తరలివస్తున్నట్లు చెప్పారు. శెట్టిబలిజ సంఘీయుల ఉద్ధరణ కోసం శెట్టిబలిజ యాక్షన్ ఫోర్స్ స్థాపించడం జరిగిందన్నారు. అట్టడుగున ఉన్న సంఘాలను ఆదుకునేందుకు మంత్రి సుభాష్ కోటి రూపాయల భూరి విరాళం ప్రకటించారని, వచ్చే సోమవారం నాటికి ఎస్ఏఎఫ్ అకౌంట్లో జమ చేస్తామన్నారు. అదే రోజున రక్తదానం నిర్వహిస్తామన్నారు..ముఖ్యంగా యువత ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, శాంతియుతంగా ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని, అలాగే బైకుల సైలెన్సర్లు తీసి వాహనాల నడపకూడదని మంత్రి సుభాష్ విజ్ఞప్తి చేశారు. ప్రశాంత వాతావరణంలో, క్రమశిక్షణతో ఈ ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందని, ఇందుకు సహకరిస్తున్న పోలీసు అధికారులకు, మీడియా ప్రతినిధులకు, ప్రజలకు మంత్రి సుభాష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ రావు, మంత్రి సుభాస్ తండ్రి వాసంశెట్టి సత్యం, గుత్తుల సాయి, వాసంశెట్టి చినబాబు, రాయుడు సత్య ఋషి, దొంగ శ్రీను, గుత్తుల నాగేశ్వరరావు, చొల్లంగి వెంకటరమణ, మామిడి శెట్టి శివ రామప్రసాద్, పలివల శ్రీనివాస్, వాసంశెట్టి జగదీష్, అనిశెట్టి శ్రీను, బొంతు సత్తిబాబు, దంగేటి శ్రీనివాస్, దొమ్మేటి రాధాకృష్ణ, దొంగ సింహాచలం తదితరులు వన సమారాధనకు ఆహ్వానం పలికారు.


## బాలల హక్కులకు భంగం కలిగించవద్దు

కాకినాడ, నవంబర్ 15 (నిజం ప్రతినిధి): బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి సిహెచ్ లక్ష్మి ఆదేశాలతో జిల్లా వెంకటరావు ఆధ్వర్యంలో కాకినాడ నుండి సామర్లకోట వరకు ప్రయాణించిన ప్రయాణికులకు బాలల హక్కులపై అవగాహన కల్పించారు. నేటి బాలలంతా రేపటి పౌరులని వారి హక్కులకు భంగం కలిగించరాదని తెలిపారు. మన దేశంలో ప్రతి ఏటా నవంబర్ 14 నుంచి 20 వరకు అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాలు జరుపుతున్నట్లు తెలిపారు. సమాజంలో అందరిలాగే చిన్నారులకు హక్కులు ఉన్నాయని రైలు ప్రయాణికులకు గుర్తు చేశారు. బాలల ఉన్నత భవితకు తల్లిదండ్రులు బాధ్యత వహించాలన్నారు. ఎవరైనా అపరిచితులు బాలలపై దాడి చేస్తే చేస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1098 ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో బాలల




సంరక్షణ అధికారి జి .విజయ, కోఆర్డినేటర్ బి. శ్రీనివాసరావు, శిశు గృహం మేనేజర్ రేవతి, కౌన్సిలర్ దుర్గారాణి, సోషల్ వర్కర్ చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## కె. గంగవరం హైస్కూల్ లో ఘనంగా ప్రకృతి-సమైక్యత- సమానత్వ వేడుకలు







ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (కె. గంగవరం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. నవంబర్ 15..నిజం చెపుతాం న్యూస్..కె. గంగవరం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల్లో ప్రకృతి ప్రేమ, సమైక్యత, సమానత్వ భావనలను పెంపొందించే లక్ష్యంతో శనివారం వనభోజనాలు, బాలల దినోత్సవ కార్యక్రమాలు అత్యంత ఘనంగా నిర్వహించారు.ఉదయం పరీక్ష పూర్తైన అనంతరం విద్యార్థి%-%విద్యార్థులందరికీ సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసి, ప్రతి ఒక్కరూ సమానమే –సమానత్వం, ఐక్యత మన బలం అనే సందేశాన్ని పాఠశాల ప్రస్ఫుటంగా ప్రతిబింబించింది. సహపంక్తిలో అందరూ కలసి భోజ2నం చేయడం ద్వారా పరస్పర గౌరవం, సహకారం, స్నేహభావం వంటి విలువలను విద్యార్థుల్లో పెంపొందించే ప్రయత్నం చేశారు.ఇటీవల వివిధ స్థాయిల్లో నిర్వహించిన పోటీల్లో విజయాలు సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థిని%-%విద్యార్థులకు ఈ సందర్భంగా ప్రత్యేకంగా బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు.“పిల్లల ఆలోచన విధానం మారినప్పుడే వారి లోపల కొత్త ఆవిష్కరణలు పుట్టుకొస్తాయిబీ ఆ ఆవిష్కరణలే మహోత్సవాలుగా మారతాయి” అని కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం ముక్తకంఠంతో అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, జిల్లా సైన్స్ అధికారి జీవీఎస్ సుబ్రహ్మణ్యం, పూర్వ ప్రధానోపాధ్యాయుడు పొడగట్లపల్లి వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ సెక్టోరియల్ ఆఫీసర్ ఎం.ఈ.వి. సత్యనారాయణమూర్తి పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల ఎమ్మెల్యే మరియు అధికారులు






బాపట్ల (నిజం చెపుతాం) బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని 18 వ వార్డు తహసిల్దార్ కార్యాలయం ప్రాంగణము నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలను అనుసరించి ప్రతి నెల మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమము తహసిల్దార్ షేక్. షలీమా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమమునందు మొదటగా తహసిల్దార్ కార్యాలయ ప్రాంగణమునందు శాసన సభ్యుల వారు మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సభనందు పాల్గొని ప్రజల ఉద్దేశించి మాట్లాడారు. ఈ మాసమునకు సంబంధించి మన పరిశుభ్రత మన ఆరోగ్యం అనే అంశంపై మాట్లాడారు. వ్యక్తిగత పరిశుభ్రతను తప్పకుండా పాటించాలని సూచించారు. అనంతరం స్వచ్ఛ ప్రతిజ్ఞ హాజరైన అందరి చేత చేయించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి డి.గంగాధర్ గౌడ్ , రెవిన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా , కమిషనర్ జి రఘునాథ రెడ్డి , వివిధ శాఖల అధికారులు, పలువురి కూటమి నాయకులు,పురపాలక సంఘ సిబ్బంది, సచివాలయ సిబ్బంది మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్పస్వామి వారి మూల విరాట్ పంచలోహ విగ్రహం పోత

బిక్కవోలునవంబర్:15 (నిజం చెపుతాం న్యూస్) తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో చెరువువీధిలో వేంచేసి ఉన్న శ్రీ అయ్యప్పస్వామి వారి మూల విరాట్ విగ్రహం పంచాలోహాలుతో తయారు నిమిత్తం అలయకమిటి వారి పిలుపు మేరకు గ్రామంలోను భక్తులు సహాయసహకారాలుతో బంగారం,వెండి,రాగి,సీసం,తగారం (పంచాలోహాలు) విశేషంగా సేకరంచి శ్రీ అయ్యప్పస్వామి వారి విగ్రహం భక్తుల సమక్షంలో పోత పోయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ళ రామారెడ్డి(గురుస్వామి) మాట్లాడుతూ ఈ రోజు ఉదయం 9 గంటలకు కొవ్వూరి వెంకటరెడ్డి శ్రీమతి వెంకయమ్మ దంపతులు వారి కుమారుడు సతీష్ రెడ్డి శ్రీమతి శ్రీదేవి దంపతులు చేతులుమీదుగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు జరిపి అనంతరం వారి చేత స్వామివారి పంచాలోహాలు విగ్రహపోత కార్యక్రమంనికి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది అని. తరవాత గ్రామంలోని భక్తులు అందరూ వచ్చి స్వామివారి విగ్రహపోత కార్యక్రమంలో పాల్గొన్నారు అని మేము అనుకున్నదానికన్న ఎక్కువ సంఖ్యలో బంగారం సమర్పించారు అని అలాగే స్వామివారి విగ్రహపోత భక్తుల సమక్షంలో వారి చేతులమీదుగా వారి కనుల ఎదురుగా జరగడం చాలా ఆనందంగా ఉందని భక్తులు తెలియజేయడంతో కమిటీ వారు చాలా ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు అందరికి విగ్రహపోత అనంతరం అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగింది అని అలాగే ఈకార్యక్రమంనికి విచ్చేసిన భక్తులకు, వైస్సార్సీపీ మరియు ఎన్డీయే నాయకులుకు కార్యకర్తలుకు ధన్యవాదాలు తెలియజేసారు..



## ప్రభుత్వ పాఠశాలలకు ల్యాబ్ రసాయనాలను అందజేయడం అభినందనీయం.

తుర్కపల్లి, నవంబర్ 15(నిజం చెపుతాం) : యాదాద్రి భువనగిరి జిల్లాలోని 105 ప్రభుత్వ పాఠశాలలకు సాధారణ ల్యాబ్ 40 రకాల రసాయనాలను జే ఐ టీచ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వారు అందజేయడం అభినందనీయమని డీఈవో సత్యనారాయణ అన్నారు.శనివారం తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలోని మోడల్ స్కూల్లో జిల్లాలోని 105 ప్రభుత్వ పాఠశాలలకు సాధారణ ల్యాబ్ 40 రకాల రసాయనాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడల్ స్కూల్ లో అధ్యాపకునిగా పనిచేయుచున్న కోట నవీన్ కుమార్ స్నేహితుడు జే ఐ టీచ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో డాక్టర్ శివప్రసాద్ కస్తూరి తో కలిసి గత రెండు సంవత్సరాల్లో ప్రభుత్వ పాఠశాలలను సందర్శించినప్పుడు అనేక పాఠశాలల్లో ప్రాథమిక కెమిస్ట్రీ ల్యాబ్ రసాయనాలు లేని సమస్యను గుర్తించి దీంతో విద్యార్థులు ప్రయోగకంగా నేర్చుకునే అవకాశం కోల్పోతున్నారని, గ్రహించి పాఠశాలలకు ల్యాబ్ రసాయనాలను అందజేయడం జరిగిందని అన్నారు.ఇది విద్యార్థుల్లో శాస్త్రీయ ఆసక్తిని పెంచి ప్రయోగాత్మక అభ్యాసానికి దోహదం చేస్తుందని అన్నారు.నేర్చుకొని సంపాదించి సమాజానికి సేవ చేయాలి.అన్న తన తత్వంతో డాక్టర్ శివప్రసాద్ కస్తూరి విద్య సామాజిక అభివృద్ధికి ఎల్లప్పుడు అండగా ఉంటున్నారని అన్నారు.ఎల్లప్పుడు విద్యాభివృద్ధికి ప్రోత్సహిస్తూ లెర్న్ ఎర్న్ సర్వీస్ అనే నినాదాన్ని అనుసరిస్తున్నారని నేర్చుకోండి ఆజ్ఞానంతో సంపాదించండి చివరికి సమాజానికి సేవ చేయండి అనే నినాదంతో ముందుకెళు న్నారని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో రసాయనాల పంపిణీకి సహకారం అందించిన కోట నవీన్ కుమార్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అంబటి శోభారాణి, ఉపాధ్యాయులు వినోద రాణి , కార్తీక్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# హోంగార్డుల ఆరోగ్య భీమా





### -జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 15 (నిజం చెపుతాం)జిల్లా పోలీసుకార్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ఐపీఎస్. హోంగార్డుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఆరోగ్య బీమా పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. యాక్సిస్ బ్యాంక్ మేనేజర్ హెల్త్ ఇన్సూరెన్స్ పథకాల గురించి వివరంగా చెప్పగా, పోలీసు కుటుంబాల ఆరోగ్య భద్రతను బలోపేతం చేసే మార్గాలపై ఎస్పీ గారు ప్రతిపాదనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీసు వ్యవస్థలో అత్యంత ముఖ్య భూమిక పోషించే హోంగార్డులు ఆరోగ్యంగా, ఆర్థికంగా భద్రంగా ఉండటం మా మొదటి బాధ్యత. సేవలో నిమగ్నమయ్యే సమయంలో ఎలాంటి అనారోగ్య సమస్య వచ్చినా, ఆరోగ్య భీమా మీకు రక్షణ కవచంలా నిలుస్తుంది. చిన్న సమస్యలు పెద్ద భారం కాకుండా ముందుగానే భీమా తీసుకోవడం ద్వారా కుటుంబాల భవిష్యత్తు పదిలమవుతుంది. మీ ఆరోగ్యం %-% మీ కుటుంబ ఆనందం. అందరికీ పూర్తి అవగాహనతో, నిర్భయంగా ఆరోగ్య భీమా తీసుకొని భద్రతను పెంపొందించుకోవాలని జిల్లా ఎస్పీ గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్, అప్పలనాయుడు, బ్యాంక్ అధికారులు, హోంగార్డ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల రాష్ట్ర విస్తృత సమావేశం విజయవంతం





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 15 (నిజం చెపుతాం) తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం హయత్‌నగర్‌లోని మల్లికార్జున కమ్యూనిటీ భవనంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి గంగవరం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, వనపర్తి జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల సమస్యలను నిరంతరం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తున్నప్పటికీ, ఇంకా అనేక మంది జర్నలిస్టులు అక్రిడిటేషన్ లేకుండా పనిచేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే రాయితీలు, సంక్షేమ పథకాలు నిజంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కమిటీని కోరారు. అలాగే ప్రజాసేవ దిశగా ముందుకు వస్తున్న యువ జర్నలిస్టుల కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సమావేశంలో వనపర్తి జిల్లా అధ్యక్షుడు అంబటి స్వామి, ఉపాధ్యక్షులు బంకల రవీందర్,గద్వాల అధ్యక్షులు గిరిబాబు తొ పాటు ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# వివాహ మహోత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 16 (నిజం చెపుతాం)వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శనివారం పలు వివాహ మహోత్సవాలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కొత్తకోట మండల కేంద్రంలోని ఆనంద్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన రేవల్లి మండలం కొంకలపల్లి గ్రామానికి చెందిన బాలనాగయ్య కూతురు వివాహానికి హాజరైన ఎమ్మెల్యే నూతన వధూవరులను ఆశీర్వదించారు. వనపర్తి పట్టణంలోని గాంధీనగర్ చెందిన సాక్షి రిపోర్టర్ రాజు అక్క కూతురు ప్రధానం కార్యక్రమానికి హాజరై ఆశీర్వదించారు. కార్యక్రమంలో రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వార్షిక తనిఖీలలో ఆత్మకూరు సర్కిల్ కార్యాలయం తనిఖీ



### - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 15 (నిజం చెపుతాంశనివారం రోజు వనపర్తి జిల్లా పరిధిలోని ఆత్మకూరు సర్కిల్ కార్యాలయాన్ని " వార్షిక తనిఖీలలో " భాగంగా వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ సందర్శించి తనిఖీ చేశారు. ముందుగా వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు పూల బుద్ధి అందజేసి స్వాగతం పలికారు అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి . అనంతరం సర్కిల్ కార్యాలయంలో రికార్డ్స్ ను, తనిఖీ చేసి పరిసరాలను పరిశీలించారు. సర్కిల్ కార్యాలయం పరిధిలో ఎక్కువగా ఎలాంటి నేరాలు జరుగుతున్నాయి, ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు వివరాలు, నేరస్థుల ప్రస్తుత పరిస్థితులు ఏవిధంగా ఉన్నవి తదితర వివరాలను పెండింగ్ లో ఉన్న కేసులు, దర్యాప్తు వివరాలనుఆత్మకూరు సీఐ, శివకుమార్ ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీసు వ్యవస్థ యొక్క బలం క్రమశిక్షణ, కర్తవ్యనిష్ఠ, పారదర్శకత. వార్షిక తనిఖీలు కేవలం పరిశీలన మాత్రమే కాదు సేవా ప్రమాణాలను ఇంకా మెరుగుపరచే అవకాశం. ప్రజలు పోలీసులపై నమ్మకం ఉంచే విధంగా ప్రతి అధికారి పనిచేయాలి. శుభ్రత, రికార్డులు, స్పందన సమయాలు, ప్రజా సేవలో వినయశీలత ప్రతి పోలీసు అధికారి ప్రధాన ధ్యేయం కావాలి. వనపర్తి జిల్లా ప్రజల భద్రత కోసం మా యంత్రాంగం ఎప్పుడూ సజ్జంగా ఉంటుంది పోలీసు శాఖ శక్తి మా క్రమశిక్షణలో, సేవా నిబద్ధతలో ఉంటుంది. వార్షిక తనిఖీలు ఒక బాధ్యత పరిశీలన మాత్రమే కాదు %-% ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే మార్గం. ప్రతి పోలీసు అధికారి ప్రజల భద్రత, న్యాయం, విశ్వాసం అనే మూడు ముఖ్య లక్ష్యాలను ఎప్పటికప్పుడు గుర్తు పెట్టుకుని పనిచేయాలి. సర్కిల్ కార్యాలయంలో శుభ్రత, రికార్డుల పారదర్శకత, స్పందన వేగం, ప్రజలతో వ్యవహరించే తీరు ఇవే పోలీసు శాఖ నిజమైన ప్రతిఛాయ. నేరాల నియంత్రణ కోసం గస్తీ, పహారా మరింత బలోపేతం చేసి, పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయడం మనమందరి బాధ్యత. వనపర్తి జిల్లా ప్రజల భద్రత, శాంతి, సౌకర్యం కోసం మా పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, ఆత్మకూరు సీఐ, శివకుమార్, డిసిఆర్బి ఎస్సై, తిరుపతిరెడ్డి పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.



# ధాన్యంలో తాలు ఉంటే, క్లీనర్ల ద్వారా తొలగించి కొనుగోలు చేయాలి





### -జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 15 (నిజం చెపుతాం)శనివారం జిల్లా కలెక్టర్ వనపర్తి మండల పరిధిలోని పెద్దగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి వరి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో నిర్వాహకులు రైతుల ధాన్యం రిజిస్ట్రేషన్లకు సంబంధించిన రిజిస్టర్ల నిర్వహణను పరిశీలించారు. రైతులు తెచ్చిన ధాన్యాన్ని తెచ్చినట్లుగా రిజిస్టర్లలో నమోదు చేయాలని, తేమ శాతాన్ని కూడా ప్రతిరోజు చెక్ చేసి రిజిస్టర్లలో నమోదు చేయాలని సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ వరి కొనుగోలు కేంద్రాల నిర్వహకులు రైతులు తెచ్చిన ధాన్యంలో తాలు ఉంటే, క్లీనర్ల ద్వారా తొలగించిన తర్వాతే కొనుగోలు చేయాలని ఆదేశించారు. నిర్దేశించిన తేమ శాతం వచ్చిన వెంటనే కొనుగోలు చేసి ధాన్యాన్ని కేటాయించిన రైస్ మిల్లుకు తరలించాలని సూచించారు. రైస్ మిల్లు కు తరలించిన అనంతరం అక్కడ వేగంగా అన్లోడ్ చేసి ట్రక్ షీట్లు తెప్పించుకొని రైతులకు వేగంగా నగదు పడే విధంగా చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల అధికారికి సూచించారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు. పాక్స్ కొనుగోలు కేంద్రం నిర్వాహకులు కూడా అక్కడికే వచ్చి ధాన్యం కొనుగోలు నిర్వహిస్తుండడంతో ఇబ్బందికరంగా ఉందని ఐకెపి నిర్వాహకులు సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల అధికారికి కలెక్టర్ సూచించారు. జిల్లా పౌర సరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, తహ సిల్దార్ రమేష్ రెడ్డి తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాలు - 2025







### - అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 15 (నిజం చెపుతాంవనపర్తి జిల్లావయో వృద్ధులను హింసించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య అన్నారు. వయో వృద్ధుల అంతర్జాతీయ దినోత్సవంలో భాగంగ శనివారం మహిళా, శిశు, వికలాంగుల మరియు వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ కళాశాల మైదానం నుండి బాలుర కళాశాల మైదానం వరకు వాకథాన్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో ముఖ్య అతిథులుగా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్, డీఎస్పీ వెంకటేశ్వర రావు పాల్గొని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ వయవృద్ధులను ఎవరు హింసించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. యువత తమ తల్లిదండ్రుల పై ప్రేమ అభిమానం చూపించాలని, వృద్ధాప్యంలో వారి బాగోగులు చూడాలని సూచించారు. అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ ఎవరైనా సీనియర్ సిటిజన్ హింసించిన మరియు వారికి పోషణ, రక్షణ, లేని ఎడల సంబంధిత అధికారితో కేసు నమోదు చేయడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే. సుధారాణి, వయోవృద్ధులు వయోవృద్ధుల సంఘాలు, విద్యార్థులు,ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత.

తుర్కపల్లి, నవంబర్ 15 (నిజం చెపుతాం) : తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామానికి చెందిన పోతరాజు లింగయ్య అనారోగ్యంతో మరణించడంతో ఆయన కుటుంబానికి మాజీ సర్పంచ్ పోగుల ఆంజనేయులు 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని శనివారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశం ,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# యాదాద్రిలో ఘనంగా ఏకాదశి లక్ష పుష్పార్చన

యాదగిరిగుట్ట,నవంబర్15(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి స్వామివారి ఆలయంలో ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని లక్ష పుష్పార్చన పూజలు ఘనంగా జరిగాయి. ప్రధానాలయ ముఖ మండపంలో ఉత్సవ మూర్తులను వివిధ పట్టువస్త్రాలు, బంగారు, వజ్ర వైఢూర్యాలతో దివ్య మనోహరంగా అలంకరించిన అర్చక స్వాములు ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు.



సుగంధ పరిమళ పుష్పాలతో లక్ష పుష్పార్చన చేపట్టారు. పాంచరాత్రాగమానుసారంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వేదపండితులు, అధికారులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను పంపిణీ చేసిన :ప్రభుత్వ విప్ బీర్ల



యాదగిరిగుట్ట,నవంబర్15(నిజంచెపుతాం) ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరమని, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. శనివారం నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన 216 లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు మరియు113 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# దండోరా మోగేది అప్పుడే...

లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై 'కలర్ ఫోటో', 'బెదురులంక 2012' వంటి చిత్రాలతో ప్రేక్షకులను మెప్పించారు నిర్మాత రవీంద్ర బెనర్జీ ముప్పానేని. ఆయన రూపొం దిస్తున్న తాజాచిత్రం 'దండోరా'. మురళీకాంత్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో శివాజీ, నవదీప్, నందు, బిందుమాధవి, మనికా చిక్కాల, మౌనికారెడ్డి, రవికృష్ణ, మణిక, అనూష, రాధ్య, అదితి భావరాజు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో, సామాజిక స్పృహను కలిగించే విభిన్నమైన అంశంతో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. అగ్ర వర్ణాలకు చెందిన అమ్మాయిలను ప్రేమించి పెళ్లి చేసుకున్నా, ఆ వర్ణాలకు ఎదురు తిరిగినా ఎలాంటి దౌర్జన్యకాండ జరుగుతోందనే సున్నితమైన అంశాలను ఆధారంగా చేసుకుని ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు.ఈ సినిమా డిసెంబర్ 25న రిలీజ్ కానుంది. డేట్ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో ఓ ఖాళీ ప్రాంతంలో తవ్విన గొయ్యి కనిపిస్తోంది. అందులో 'ఈ ఏడాదికి డ్రామటిక్‌గా ముగింపునిస్తున్నాం' అనే క్యాప్షన్‌తో రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. ఈ చిత్రానికి సంగీతం: మార్క్ కే రాబిన్‌బీ సినిమాటోగ్రఫీ: వెంకట్ ఆర్ శాఖమూరిబీ ఎడిటర్: సృజన అడుసుమిల్లిబీ ఆర్ట్: క్రాంతి ప్రియం.



# తిరువీర్‌తో రొమాంటిక్ సినిమా!

నాగార్జున హీరోగా నటించిన 'నా సామిరంగ' చిత్రంతో తెలుగు ఇండస్ట్రీలో అడుగుపెట్టింది కన్నడ అందం ఆషికా రంగనాథ్. ఈ ముద్దుగుమ్మ నటించిన కన్నడ చిత్రం 'గత వైభవ' తెలుగులో 'గత వైభవం' పేరుతో ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. చిరంజీవితో 'విశ్వంభర'లో, రవితేజతో 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' సినిమాల్లో నటిస్తోంది. అయితే, ఈ బ్యూటీ మరో అవకాశాన్ని అందుకున్నట్టు తెలుస్తోంది. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం.. ఆషిక.. హీరో తిరువీర్‌తో కలిసి ఓ ఫీల్‌గుడ్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తోందట. డ్యూడ్, డ్రాగన్ వంటి చిత్రాలకు మాటల రచయితగా పనిచేసిన కృష్ణ చేపూరి దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రాన్ని ఎస్‌కేఎన్ నిర్మిస్తున్నారట. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా వైవిధ్యమైన కథతో రూపొందని సమాచారం. ఇందుకు సంబంధించి మరిన్ని వివరాలు త్వరలోనే మేకర్స్ అధికారికంగా వెల్లడించనున్నారు.

# పల్స్ రేటు పెంచుతుంది బేబీ..



హీరో శర్వా నుంచి వస్తున్న కొత్త సినిమా 'బైకర్'. ఇందులో ఆయన మోటార్ సైకిల్ రేసర్‌గా ప్రేక్షకులను థ్రిల్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. అభిలాష్‌రెడ్డి కంకర దర్శకత్వంలో యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ సినిమాలో మాళవిక నాయర్ హీరోయిన్ కాగా బ్రహ్మాజీ, అతుల్ కులకర్ణి ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు.తాజాగా మేకర్స్ ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ 'ప్రెట్టీ బేబీ' సాంగ్‌ను రిలీజ్ చేశారు. కృష్ణకాంత్ లిరిక్స్ రాయగా, జిబ్రాన్ ఈ పాటను స్వరపరుస్తూ యాజిన్ నిజార్, సుబ్లాషితో కలిసి పాడారు. 'హార్ట్ సీటు ఖాళీగుంది.. వెదర్ చూస్తె కూల్‌గుంది బేబీ.. నెక్స్ లెవల్ స్టులు నీది.. పల్స్ రేటు పెంచుతుంది బేబీ..' అంటూ సాగుతున్న ఈ పాటలో శర్వా, మాళవిక నాయర్ కెమిస్ట్రీ ఆకర్షణీయంగా ఉంది.శర్వా తన డ్యాన్స్ మూమెంట్స్‌తో మెస్మరైజ్ చేస్తున్నారు. డిసెంబర్ 6న థియేటర్లలో విడుదల కానున్న ఈ చిత్రానికి సంగీతం: జిబ్రాన్‌బీ డీవోపీ: జే యువరాజ్‌బీ ఎడిటర్: అనిల్ కుమార్ పీబీ ఆర్ట్: ఏ పనీర్ సెల్వం.




# హృదయాన్ని తాకే ప్రేమకథ

అఖిల్, తేజస్విని జంటగా నటిస్తున్న సినిమా 'రాజు వెడ్స్ రాంబాయి'. ఈ చిత్రా న్ని ఈటీవీ విన్ ఒరిజినల్స్ ప్రొడక్షన్ ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది. వేణు ఊడుగుల, రాహుల్ మోపిదేవి నిర్మిస్తున్నా రు. సాయిలు కంపాటి దర్శకత్వం వహిస్తున్నారు. నవంబర్ 21న ఈ సినిమాను వంశీ నందిపాటి, బన్నీ వాస్ రిలీజ్ చేస్తున్నారు.ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో మూవీ టీమ్ ఈ చిత్ర ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న హీరో అడివి శేష్ మాట్లాడుతూ.. "రాజు వెడ్స్ రాంబాయి" సినిమా కథ గురించి నాకు తెలుసు. వైరల్ కంటెంట్ ఎలా చేయాలని ఆలోచిస్తున్న ఈ సోషల్ మీడి యా యుగంలో ఒక స్వచ్ఛమైన ప్రేమకథతో ప్రేక్షకుల ముందుకు రావడం సాధారణ విషయం కాదు. సోషల్ మీడియా యాప్స్ మారుతుంటాయి కానీ ప్రేమ మారదు.ఈ సినిమా జెన్యూన్‌గా చేసిన ఒక బ్యూటిఫుల్ లవ్ స్టోరీ. హార్ట్ టచింగ్‌గా ఉంటుంది" అన్నారు. హీరో అఖిల్ ఉడ్డెమారి మాట్లాడుతూ.. "రాంబాయినిరాజు ప్రేమించినంత గొప్పగా మీరు మీ జీవితంలోని రాంబాయిని ప్రేమించండి. రాజు గొప్ప ప్రేమికుడు. నేనూ జీవితంలో రాజు లా ఉండాలని కోరుకుంటున్నా" అన్నారు. హీరోయిన్ తేజస్వినీ మాట్లాడుతూ.. "ప్రేమకథలు ఎన్నో రావొచ్చు. 'రాజు వెడ్స్ రాంబాయి' లవ్‌స్టోరీ వేరు.

# 120 బహదూర్' లో ఒక పాట కోసం రాశీ కష్టం అంతాఇంతా కాదు!

ప్రముఖ నటి రాశీ ఖన్నా తన రాబోయే చిత్రం '120 బహదూర్' కోసం పడిన శ్రమను అభిమానులతో పంచుకున్నారు. ఫర్హాన్ అక్తర్‌తో కలిసి ఆమె నటించిన ఈ సినిమాలోని 'నైనా రా లోభి' అనే పాట చిత్రీకరణ వెనుక ఉన్న కష్టాన్ని ఇన్‌స్టాగ్రామ్ వేదికగా తెలియజేశారు. సరైన షాట్ కోసం ఒకే లుక్‌ను మళ్లీ మళ్లీ రీక్రియేట్ చేయాల్సి వచ్చిందని, దాని కోసం చాలాసార్లు ముఖం కడుక్కోవాల్సి వచ్చిందని ఆమె వెల్లడించారు.ఈ మేరకు తన ఫొటోలను షేర్ చేస్తూ, "ఈ లుక్ కోసం వాడిన రంగులు, హస్తకళ, సాంస్కృతిక వివరాలు నాకు చాలా ప్రత్యేకం. ఈ పాట చిత్రీకరణలో సరైన టేక్ కోసం ఎన్నిసార్లు ముఖం కడుక్కొని, మొత్తం లుక్‌ను తిరిగి రీక్రియేట్ చేశానో నాకే గుర్తులేదు. రంగుల వాడకం, లెక్కలేనన్ని రీసెట్లు ఉన్నప్పటికీ నా హెయిర్, మేకప్ టీం ప్రతి టేక్‌లోనూ ఎంతో ఓపికగా, పర్ఫెక్ట్‌గా పనిచేశారు" అని రాశీ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.ఈ సందర్భంగా తన లుక్‌ను ఎంతో సహజంగా, అద్భుతంగా తీర్చిదిద్దిన తన మేకప్, హెయిర్, కాస్ట్యూమ్ డిజైన్ బృందానికి ఆమె ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఒక మంచి అవుట్‌పుట్ వెనుక ఇంతమంది కృషి ఉంటుందని ఆమె అన్నారు.జావేద్ అలీ, అసీస్ కౌర్ ఆలపించిన 'నైనా రా లోభి' పాట ఒక అందమైన రొమాంటిక్ గీతం. ఇందులో ఫర్హాన్ అక్తర్, రాశీ ఖన్నా మధ్య కెమిస్ట్రీని చక్కగా చిత్రీకరించారు. ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మించిన '120 బహదూర్' చిత్రం, రెజాంగ్ లా సరిహద్దులో 120 మంది సైనికులు చూపిన వీరోచిత పోరాటం ఆధారంగా తెరకెక్కింది.

